ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం

విజయనగరం వైద్య విభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు కళాశాల ప్రధానాచార్యులు పద్మలీల శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తి ప్రజా సేవ అని, వారితో మమేకమవుతూ వైద్యం అందించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సూపరింటెండెంటు ఎస్. అప్పలనాయుడు, పలు విభాగాల వైద్య నిపుణులు పాల్గొన్నారు.


హాజరైన వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు

విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ 11 జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని, అవసరమైతే పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యుత్తు అంతరాయాల సమాచారం అందించేందుకు సంస్థ కంట్రోల్ రూం నంబర్లను ఏర్పాటు చేసిందన్నారు. భారీ వర్షాలకు తెగిపడిన విద్యుత్తు తీగలు, పడిపోయిన స్తంభాలు, తీగలపై పడిపోయిన చెట్లకొమ్మల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాటి సమాచారాన్ని కార్పొరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూం నంబర్లు, 1912కు ఫోన్ చేసి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.

★ **కంట్రోల్ రూం నంబర్లు:** విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయం 83310 18762 విజయనగరం 94906 10102.

మదిమదినా సిరుల తల్లి

● నేడే సిరిమానోత్సవం ● అట్టహాసంగా తొలేళ్లు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్రుల ఇలవేల్పు.. పూసపాటి వంశీయుల ఆడబిడ్డ.. పైడిమాంబ తొలేళ్ల సంబరం సోమవారం కనుల పండువగా సాగింది. ఉదయం ప్రత్యేక పూజల అనంతరం ఎనిమిది గంటల సమయంలో ఆలయ అనువంశిక ధర్మకర్త, గజపతుల వారసుడు పూసపాటి అశోక్ గజపతిరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శనానికి వచ్చారు. వేదపండితులు తాతా రాజేష్, నాగేంద్రశర్మ, దూసి శివప్రసాద్, దూసి కృష్ణమూర్తి మంత్రాల నడుమ మాన్సాస్ కార్యనిర్వహణాధికారి కేఎన్‌వీడీవీ. ప్రసాద్, దేవస్థానం ఈవో డీవీవీ.ప్రసాదరావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భగుడిలో తమ ఆడపడుచుకు పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వనంగుడికి వెళ్లి పట్టువస్త్రాలు సమర్పించి, పూజలు చేశారు. ప్రజలపై అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు.


కోట నుంచి సారెతో వస్తున్న అశోక్ కుటుంబ సభ్యులు




అమ్మవారి ఘటాలతో తలయారీలు


అమ్మవారిని ఉయ్యాలలో ప్రతిష్ఠించేందుకు తెస్తున్న పూజారులు




వనంగుడి పైడితల్లి


అశోక్‌కు స్వాగతం పలుకుతున్న పూజారి, పక్కన ఎంపీ కలిశెట్టి

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి సిరిమానోత్సవం మంగళవారం సాయంత్రం మూడు గంటలకు ప్రారంభం కానుంది. అయిదు గంటల వరకు పుర వీధుల్లో సాగనుంది. ఉత్సవాలకు అయిదు లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వం రాష్ట్ర పండగగా ప్రకటించిన నేపథ్యంలో ఇప్పటికే రూ.1.30 కోట్లతో ఏర్పాట్లు చేశారు. 2000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొననున్నారు.

క్యూలైన్లన్నీ కిటకిట



తొలేళ్ల సందర్భంగా తల్లి దర్శనానికి తెల్లవారుజామున అయిదు గంటల నుంచే భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు ఘటాలను సమర్పించారు. ఈ సందర్భంగా వివిధ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించాయి. హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి, మేయర్ విజయలక్ష్మి, దేవదాయ శాఖ అదనపు కమిషనర్ రామచంద్రమోహన్, పండగ ముఖ్య అధికారి త్రినాథరావు పాల్గొన్నారు. అర్ధరాత్రి పూజారి బంటుపల్లి వెంకటరావు రైతులకు విత్తనాలు అందజేసి, తొలేళ్ల క్రతువును ముగించారు.






క్యూలైన్లలో భక్తులు

దేవాలయాలను అపవిత్రం చేసిన ఘనత వైకాపాదే

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: గత అయిదేళ్ల వైకాపా పాలనలో దేవాలయాలను అపవిత్రం చేశారని అశోక్ గజపతిరాజు ఆరోపించారు. తల్లికి పట్టువస్త్రాలను సమర్పించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుపతి లడ్డూలో వినియోగించే నెయ్యిలో నాణ్యత దెబ్బతినడం, సింహాచలం దేవస్థానంలో గోవులను నిర్బంధించడం.. మేత, సంరక్షణ లేకుండా చేసి పశువులను చంపడం.. సింహాచలం అన్నదానం సత్రంలో అన్నదానం నిలిపివేయడం.. రామతీర్థంలో రాముడి విగ్రహానికి అపచారం.. ఇలా ఎన్నో ఘటనలు వారి హిందూ వ్యతిరేక పాలనకు నిదర్శనమన్నారు. కసాయివాడికైనా హృదయం ఉంటుందని కానీ గత పాలకులకు మాత్రం లేదని అన్నారు.


ఘటంతో వస్తున్న హోంమంత్రి అనిత

★ హోం మంత్రి అనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విజయవంతంగా పాలన సాగించాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. సిరిమానోత్సవాన్ని పక్కాగా నిర్వహించాలని సూచించారు. గతేడాది అమ్మవారిని దర్శించుకోవడానికి వస్తే అప్పటి వైకాపా పాలకులు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారని, ఇప్పుడు ప్రొటోకాల్ ప్రకారం దర్శించుకునే అవకాశాన్ని పైడిమాంబ కల్పించిందని పేర్కొన్నారు.

ఇలా చేరుకోండి..

పండగ నేపథ్యంలో విజయనగరంలో వాహన రాకపోకలను మళ్లించినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. నిర్దేశించిన పార్కింగ్ ప్రాంతాల్లోనే వాహనాలను నిలపాలని సూచించారు.

★ నెల్లిమర్ల, చీపురుపల్లి నుంచి వచ్చే వాహనాలు కొత్తపేట, నీళ్ల ట్యాంకు, కొత్తపేట మండపం, పాత బస్టాండు మీదుగా రాజీవ్ మైదానం, ప్రకాశం పార్కు, డీఎస్‌డీవో, ఇండోర్ మైదానంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలకు చేరుకోవాలి.

★ గజపతినగరం, బొబ్బిలి ప్రాంతాల వారు కలెక్టరేట్, ఎత్తు వంతెన, మయూరి కూడలి, ఆర్టీసీ కాంప్లెక్సు, బాలాజీ కూడలి మీదుగా ఐస్ ఫ్యాక్టరీ కూడలి, రింగురోడ్డు, అయోధ్య మైదానానికి వెళ్లాలి.

★ ఎస్.కోట, గంట్యాడ వైపు వారు కలెక్టరేట్, బాలాజీ కూడలి, గూడ్స్ షెడ్డు, స్టేట్ బ్యాంకు ప్రధాన బ్రాంచి మీదుగా పెద్దచెరువు గట్టు, సీఎంఆర్ షాపింగ్ మాల్, రైల్వే స్టేషన్, రామానాయుడు రోడ్డులో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాలకు వెళ్లాలి.


కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సీసీ కెమెరాల్లో దృశ్యాలను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

★ విశాఖ, కొత్తవలస నుంచి వచ్చే వాహనాలు కోర్టు, ఎత్తు వంతెన, ఆర్టీసీ కాంప్లెక్సు, బాలాజీ కూడలి మీదుగా ఐస్ ఫ్యాక్టరీ కూడలి, అయోధ్య మైదానం, రింగురోడ్డులోని పార్కింగ్ ప్రాంతాలకు వెళ్లొచ్చు.

★ అయినాడ, ధర్మపురి వారు ఐస్ ఫ్యాక్టరీ మీదుగా అయోధ్య మైదానం; రింగురోడ్డు, శ్రీకాకుళం, డెంకాడ వారు రాజీవ్‌నగర్ కాలనీ, దాసన్నపేట, అయ్యకోనేరు గట్టు మీదుగా ఎస్‌వీఎన్. నగర్, ఫోర్టుసిటీ ప్రాంతాల వద్దకు వెళ్లాలి.

భక్తులు సహకరించాలి : పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. సోమవారం సిరిమాను తిరిగే మార్గాన్ని పరిశీలించారు. భక్తులు సహకరించాలని, ఎవరితోనూ గొడవలు పడవద్దని కోరారు.

★ చదురుగుడి సమీపంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ను హోం మంత్రి అనిత తనిఖీ చేశారు. పూర్తిస్థాయిలో నిఘా పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

3 కి.మీ పరిధిలో బారికేడ్లు: సిరిమాను తిరిగే ప్రాంతాల్లో మూడు కి.మీ పరిధిలో రెండు అంచెల బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు రహదారులు, భవనాల శాఖ డీఈఈ టి.శ్రీనివాసరావు తెలిపారు.

జిల్లాకు తుపాను గండం

వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు హెచ్చరిక

భోగాపురం, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారనుంది. విశాఖకు ఆగ్నేయంగా దక్షిణ కోస్తా మీదుగా కదులుతున్న తుపాను కారణంగా రానున్న రెండ్రోజుల్లో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. మంగళవారం నుంచే అలల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, భోగాపురం, పూసపాటిరేగ మండలాల తీరప్రాంత మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ఒడ్డునున్న పడవలను వెనక్కి తీసుకురావాలని మత్స్యశాఖ డీడీ నిర్మలాకుమారి సూచించారు. తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని హెచ్చరికలు జారీ చేసారు. మంగళవారం సాయంత్రం తీరప్రాంత గ్రామాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించనున్నామని, ఇప్పటికే మత్స్యకారులకు మెరైన్, మత్స్యశాఖ ద్వారా సమాచారం చేరవేశామని తెలియజేశారు.


ముక్కాంలో వేటసాగిస్తున్న మత్స్యకారులు

రైతేరాజు 6లో

లక్కు.. కిక్కు

లాటరీలో మద్యం దుకాణాల కేటాయింపు


విజయనగరం ఒకటో దుకాణానికి లాటరీ తీస్తున్న కలెక్టర్ అంబేడ్కర్, పక్కన జేసీ సేధుమాధవన్

ఈనాడు–విజయనగరం

మద్యం దుకాణాలను లాటరీ ద్వారా కేటాయించారు. విజయనగరం కలెక్టరేట్‌లో కలెక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, జేసీ సేధుమాధవన్, ఎక్సైజ్ డీసీ బాబ్జీరావు, సూపరింటెండెంట్ శ్రీనాథుడు పర్యవేక్షణలో ప్రక్రియ జరిగింది. జిల్లాలో 153 దుకాణాలకు 5,241 దరఖాస్తులు అందాయి.

విజయనగరంలో ఒకటో దుకాణం మేడపాటి దుర్గారెడ్డి, రెండో దుకాణం సాగి సూర్యనారాయణరాజులకు లాటరీలో దక్కినట్లు కలెక్టర్ అంబేడ్కర్ ప్రకటించారు. పది టేబుళ్లు వేసి 16 రౌండ్లలో లాటరీ ప్రక్రియను ఆరున్నర గంటల్లో పూర్తి చేశారు.

★ విజయనగరం, విశాఖ జిల్లాల్లో 416 దరఖాస్తులు సమర్పించిన ఓ సిండికేట్‌కు కేవలం 9 దుకాణాలే దక్కాయి.

★ బొబ్బిలి గ్రామీణ మండలానికి చెందిన చిన్న సిండికేట్ 63 దరఖాస్తులు చేయగా ఒక్కటీ రాలేదు. వీరు చెల్లించిన రూ.1.26 కోట్లు రుసుము పోవడంతో ఉసూరుమంటూ ఇంటిముఖం పట్టారు.

★ పూసపాటిరేగ మండలంలో నాలుగైదు దుకాణాలకు దరఖాస్తు చేసిన ఓ మహిళ రెండు కైవసం చేసుకున్నారు.

★ పది దరఖాస్తులు ఇచ్చిన వారికి ఒకటి, రెండు దక్కడం గమనార్హం.

సిండికేట్ అయినా దక్కలేదు

ముందు దరఖాస్తు చేద్దాం.. ఆ తర్వాత ఉమ్మడిగా వ్యాపారం చేసుకుందామని తెరవెనుక నుంచి సిండికేట్లు రంగ ప్రవేశం చేశారు. ఎక్కువ చేస్తే.. తప్పకుండా తగులుతుందని ముందుగా ఎంపిక చేసుకున్న దుకాణాలకు పదుల సంఖ్యలో దరఖాస్తులిచ్చారు. వారిలో పెద్దగా అదృష్టం వరించలేదు.

మహిళలతో కళకళ

మద్యం దుకాణాలకు అధిక సంఖ్యలో మహిళలు దరఖాస్తు చేశారు. లాటరీ ప్రక్రియకు వారు సైతం రావడంతో కలెక్టరేట్ ప్రాంగణం కళకళలాడింది. విజయనగరం జిల్లాలో 153 దుకాణాలకు 766 మంది మహిళలు దరఖాస్తు చేయగా 24 మందికి దుకాణాలు దక్కాయి. చాలా మంది యువతులు, 50 ఏళ్లు దాటిన మహిళలు, కొందరు తమ చిన్నారులతో కలిసి ప్రాంగణానికి చేరుకున్నారు.


హాజరైన దరఖాస్తుదారులు

రాజకీయ నాయకుల హడావుడి

విజయనగరం కలెక్టరేట్‌లో లాటరీ ప్రక్రియ నిర్వహించడంతో ఆ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. ప్రధాన రాజకీయ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకుల హడావుడి కనిపించింది. జిల్లాకు చెందిన రెండు సిండికేట్లలో ఒకరికి ఒక్క దుకాణం దక్కలేదని, మరొకరికి మూడు వచ్చాయని సమాచారం. 153 దుకాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారు, అనుచరులు కార్లలో రావడంతో జాతర వాతావరణం కనిపించింది.

రేపటి నుంచే వ్యాపారం

లాటరీలో లైసెన్స్‌లు దక్కించుకున్న వారికి బుధవారం అధికారులు వాటిని అప్పగించనున్నారు. ఆ రోజు నుంచే వ్యాపారానికి శ్రీకారం చుట్టనున్నారు. లాటరీలో దక్కినా చాలా మందికి దుకాణాలు అద్దెకు దొరకడం లేదు. వాటి కోసం అన్వేషణ మొదలుపెట్టారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారం జరిగే కూడళ్లలో దుకాణాలు అద్దెకు కావాలంటే యజమానులు రూ.వేలల్లో చెబుతున్నారు.

ఏకో ప్రాజెక్టును పార్లమెంటులో ప్రస్తావిస్తా: ఎంపీ



ప్రదర్శన గురించి తెలుసుకుంటున్న కలిశెట్టి

విద్యావిభాగం: మహారాజ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విద్యార్థులు రూపొందించిన ఎకో హౌస్(పర్యావరణ ఇల్లు) ప్రాజెక్టును పార్లమెంటు దృష్టికి తీసుకెళ్తానన్నట్లు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. కోటలో జరిగిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనను ఆయన తిలకించారు. ఇంటి నిర్మాణం.. ఇతర విధానాలు.. అయ్యే ఖర్చు తదితరాలను తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో వివరాలు అందజేస్తామని కళాశాల ప్రధానాచార్యుడు రాజు చెప్పారు. ఆర్.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంబీఏ తుది సంవత్సరం చదువుతున్న జ్యోతి పడియార్, వినీత కేజ్రీవాల్, ప్రియం రూపొందించారు.


పర్యావరణ ఇల్లు

విద్యలనగరాన వైభవోత్సవం

అంబరాన్నంటిన సంబరాలు


అయోధ్య మైదానంలో పాటలతో అలరిస్తున్న గాయకుడు కార్తీక్

గజపతుల పాలనకు గుర్తుగా సాగుతున్న విజయనగరం ఉత్సవాలు అంబరాన్నంటాయి. రెండో రోజు సందర్శకుల తాకిడితో వేదికలన్నీ కిటకిటలాడాయి. తొలిరోజు 13 వేదికల వద్ద వివిధ కార్యక్రమాలు చేపట్టారు. సోమవారం అవన్నీ కొనసాగాయి. పెంపుడు జంతువులు, పక్షుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల గీతాలాపనలు, నృత్యాలు, కవులు, రచయితల సాహిత్య గోష్ఠి, చిన్నారుల సైన్స్ ప్రాజెక్టులు చూపరులను కనువిందు చేశాయి. ఫల, పుష్ప ప్రదర్శనలు, ఫుడ్ కోర్టు వద్ద రద్దీ నెలకొంది.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్/మయూరి కూడలి/ఉడాకాలనీ, పట్టణం/గ్రామీణం/కంటోన్మెంట్/అయ్యన్నపేట/రింగురోడ్డు/కోట



వీనులవిందుగా..

ఆనందగజపతి ఆడిటోరియంలో పలు రకాల నృత్యాలు వీనుల విందుగా సాగాయి. వరలక్ష్మి త్యాగరాజ సంగీత నృత్య కళానికేతన్, వాగ్దేవి బృందం, భగవతీ నృత్య కళా మందిర్, వర్ణ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి, భరత నాట్య ప్రదర్శనలు అలరించాయి. సానిక లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో నిర్వహించిన నవావధానం, సాహితీగోష్ఠి అలరించాయి. లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో జానపద కళారూపాలు ఆకట్టుకున్నాయి.


ఆనందగజపతి ఆడిటోరియంలో నృత్యం చేస్తున్న బాలికలు



236 రకాలు..

అయోధ్య మైదానంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెంపుడు జంతువుల ప్రదర్శనను ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతి రాజు, కలెక్టర్ సతీమణి ప్రశాంతి ప్రారంభించారు. వివిధ జాతులకు చెందిన 236 రకాల జంతువులను వాటి యజమానులు తీసుకొచ్చారు. పక్షులు, గోవులను కూడా ప్రదర్శించారు. పశుసంవర్ధకశాఖ అధికారి వై.వి.రమణ, ఉప సంచాలకులు మహాలక్ష్మి, ఎన్.దామోదరరావు, రాధాకృష్ణ, ఏడీలు కె.వి.రమణ, ధర్మారావు, అనురాధ, ఎల్.విష్ణు పర్యవేక్షించారు.


కాంతులీనుతున్న సంతకాల వంతెన


ట్యాంక్‌బండ్ రోడ్డులో విద్యుత్తు వెలుగులు

ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి

విజయనగరం పట్టణం, నేరవార్తా విభాగం, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సిరిమాను సంబరానికి నగరం సిద్ధమైంది. విజయనగరం నగర పాలక సంస్థ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఇప్పటికే విద్యుత్తు దీపాలంకరణతో ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, ప్రధాన కూడళ్లు, సెంటర్ డివైడర్లు కాంతులీనుతున్నాయి. మరోవైపు తాగునీటి కోసం ప్రత్యేకంగా 20 చలివేంద్రాలు పెట్టారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మరో 13 అందుబాటులో ఉండనున్నాయి. భక్తులకు ఇబ్బందులు లేకుండా 120 వరకు బయో మరుగుదొడ్లు పెట్టారు. భక్తులు విసిరే పూజా సామగ్రి తొలగింపు, ఇతర పారిశుద్ధ్య పనులకు 1000 మంది వరకు కార్మికులు పని చేయనున్నారని కమిషనర్ నల్లనయ్య తెలిపారు.


అయోధ్య, రామనారాయణం ఆలయాల నమూనాలు


పుంగనూరు జాతి ఎద్దు



ఉత్సాహంగా.. ఉత్కంఠగా

క్రీడావిభాగం, న్యూస్‌టుడే: విజ్జీ మైదానంలో నిర్వహించిన రెండు రోజుల క్రీడా పోటీలు సోమవారంతో పూర్తయ్యాయి. ప్రథమ స్థానంలో నిలిచిన జట్లకు రూ.30 వేలు, ద్వితీయ స్థానం- రూ.25 వేలు, తృతీయ స్థానం నిలిచిన వారికి రూ.20 వేల నగదు బహుమతులు అందించారు. ★ బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగంలో జి.నీరజ్ సాయికుమార్- కె.రవి, షేక్ అమాన్- కె.శ్రీను, ఐ.సోమేష్- కె.ముకేష్ ★ అండర్-19లో బాలుర విభాగంలో కె.పవన్- ఎ.విజయ భరద్వాజ్, కె.లోకేష్- ఎస్.దినేష్, డి.ప్రవీణ్- జి.నవనీత్ ★ అండర్-19 బాలికల విభాగంలో వి.జ్యోత్స్న- ఎస్.లాస్యశ్రీ, బి.హరిత- పి.మౌనిక, కె.జశిత్విక- పి.భవ్యశ్రీ జోడీలు తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. ★ కబడ్డీలో విజయనగరం మహిళల జట్టు ప్రథమ స్థానం, కృష్ణా జిల్లా- ద్వితీయ, శ్రీకాకుళం జట్టు తృతీయ స్థానాలు సాధించాయి. ★ ఖోఖో(పురుషుల విభాగం) శ్రీకాకుళం- ప్రథమ, విజయనగరం- ద్వితీయ, విశాఖపట్నం తృతీయ స్థానాలను సొంతం చేసుకున్నాయి. ★ వాలీబాల్ పురుషుల విభాగంలో ప్రథమస్థానంలో విజయనగరం, ద్వితీయ- విశాఖపట్నం, తృతీయం అల్లూరి సీతారామరాజు జిల్లాలు నిలిచాయి.


ప్రథమస్థానంలో నిలిచిన విజయనగరం మహిళా కబడ్డీ జట్టు

15 ప్రదర్శనలకు గుర్తింపు

మహారాజా కోటలో నిర్వహించిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. జిల్లావ్యాప్తంగా పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు 220 ప్రాజెక్టులొచ్చాయి. పదింటికి ఉత్తమ బహుమతులు, మరో అయిదింటికి కన్సోలేషన్ అవార్డులు అందజేశారు. చీపురుపల్లి, రాజాం బాలభవన్ విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, ఉత్సవాల జీవితకాల సభ్యురాలు మేకా అనంతలక్ష్మి, డీఈవో ఎన్.ప్రేమకుమార్, ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఎం.ఆదినారాయణ, జిల్లా సైన్స్ అధికారి మిరియాల కృష్ణారావు, పరీక్షల విభాగం ఇన్‌ఛార్జి సహాయ కమిషనర్ టి.సన్యాసిరాజు, విద్యాశాఖ ఏడీలు గౌరీ శంకరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


కోటలో ప్రదర్శనలను తిలకిస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు


వివిధ రకాల శిలాజాల ప్రదర్శన

లారీ, ఆర్టీసీ బస్సు ఢీ

చేతిని కోల్పోయిన బాలుడు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు, లారీ ఢీకొన్న ఘటనలో ఓ బాలుడు చేతిని కోల్పోయిన హృదయ విదారక ఘటన దత్తిరాజేరు మండలంలో సోమవారం చోటుచేసుకుంది. హెచ్‌సీ ప్రభాకరరావు వివరాల మేరకు.. ఒడిశా రాష్ట్రం పొట్టంగి మండలం గుగ్గివాడు వలస గ్రామానికి చెందిన మజ్జి పండు తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి స్వగ్రామానికి వెళ్లేందుకు విశాఖపట్నంలో సాలూరు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఈ క్రమంలో షికారుగంజి సమీపంలోని జాతీయ రహదారిపై లారీ, బస్సు ఢీకొన్నాయి. ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పండు కుమారుడి కుడి చేయి వేరై.. పడిపోయింది. అతనికి సైతం గాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి, అనంతరం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ చెప్పారు.


కుమారుడితో పండు

సర్వేశాఖ ఏడీగా రమణమూర్తి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: భూములు, సర్వేశాఖ సహాయ సంచాలకుడిగా కె.రమణమూర్తి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సీఆర్‌డీఏ నుంచి బదిలీపై వచ్చారు. సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్‌ను కలిసి విధుల పత్రాలను అందజేశారు.

జాతీయస్థాయికి మన పీడీలు

క్రీడావిభాగం: గుంటూరులో ఈనెల 17 నుంచి 19 వరకు జరగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ టోర్నమెంటుకు టెక్నికల్ ఆఫీషియల్స్‌గా జిల్లాకు చెందిన పీడీలు వి.ఆనంద కిశోర్, పి.లీలాకృష్ణ, జి.గురునాయుడు, ఎం.రామకృష్ణ, ఎ.గణేష్‌కు మార్ ఎంపికయ్యారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	142	254	264

క్యాలీఫ్లవర్‌తో రైతులకు సిరులు



రామభద్రపురం, న్యూస్‌టుడే: ఈ ఏడాది క్యాలీఫ్లవర్ సాగు చేసిన రైతులకు సిరులు కురిపిస్తోంది. జిల్లాలో బాడంగి, రామభద్రపురం, బొబ్బిలి, తెర్లాం, మెరకముడిదాం, మెంటాడ, దత్తిరాజేరు, బొండపల్లి మండలాల్లో 300 ఎకరాల్లో సాగు చేపట్టి లాభాలు ఆర్జిస్తున్నారు.


క్యాలీఫ్లవర్ సాగు

ఇదీ సాగు విధానం..

పంట సాగు చేసే ముందు 2, 3 సార్లు దుక్కులు చేసి పశువుల గెత్తం వేసి పొలంలో నీరు పెట్టాలి. 60 సెంటీ మీటర్ల దూరంలో బోదెలు చేసి 30 రోజుల వయసున్న మొక్కలు నాటాలి. వరుసల మధ్య 45 సెం.మీ., మొక్కల మధ్య 45 సెం.మీ ఉండేలా నాటుకోవాలి. వారానికి ఒకసారి నీటి తడులు అందించాలి. నెలలో 2, 3 సార్లు కలుపుతీయాలి.


రామభద్రపురంలో అమ్మకాలు

రెట్టింపు ధరలు..

ఈ ఏడాది తెగుళ్లు రాకపోవడంతో దిగుబడులు బాగున్నాయి. రామభద్రపురం బజారుకు రైతులు చేరుకొని రోజుకు 10 టన్నుల చొప్పున పంటను ఒడిశా, విశాఖకు తరలిస్తున్నారు. గతేడాది కేట్ (22 పువ్వులు, 10 కేజీలు) రూ.200 పలకగా ఈ ఏడాది రూ.400 పలుకుతోంది.

తెగుళ్లు రాకుండా చర్యలు..

పంటలో తెగుళ్లు రాకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. ఆకు పై భాగంలో బూడిద రంగు మచ్చలు వస్తే నివారణకు లీటరు నీటిలో బ్లైటెక్స్ 3 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. నాటిన 30, 60, 90వ రోజుల్లో ఎకరాకు 40 కిలోల పొటాష్, 30 కిలోల యూరియా చొప్పున ఎరువులు వేయాలి.



ఆదాయం బాగుంది.. ఈ ఏడాది ఎకరా భూమిలో క్యాలీఫ్లవర్ వేశాను. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు, కూలీల ఖర్చు రూ.30 వేలు. ప్రస్తుతం రూ.50 వేలకు పైగా ఆదాయం వచ్చింది. సీజన్ పూర్తయ్యేసరికి రూ.లక్షకు పైగా మిగిలే అవకాశం ఉంది. – కోట తిరుపతి, రైతు, ఆరికతోట

అవగాహన కల్పిస్తున్నాం... క్యాలీఫ్లవర్ సాగులో తెగుళ్ల నివారణ, ఎరువుల యాజమాన్యం, అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఈ ఏడాది ధర బాగుంది. ఎవరికైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తాం.

– మోహన్‌కృష్ణ, ఉద్యానాధికారి, రామభద్రపురం

రైతేరాజు

చలికాలం.. సంరక్షణ అవసరం



గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: జీవాలకు చలికాలంలో సరైన సంరక్షణ చేపట్టాలని, లేగదూడల విషయంలో జాగ్రత్తలు అవసరమని గుమ్మలక్ష్మీపురం పశువైద్యాధికారి లక్ష్మణరావు సూచించారు. రైతులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

? చలికాలంలో దూడల రక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?
– చిన్నారావు, పాచిపెంట

● పైకప్పు ఉన్న షెడ్లలో, రాత్రి, తెల్లవారు జామున వెచ్చని ప్రదేశాల్లో ఉంచాలి. దుప్పట్లు లేదా గోనె సంచులతో వెచ్చదనం అందించాలి. షెడ్లలో తడి లేకుండా చూడాలి. పోషణలో అదనంగా పాలు తాగించాలి. దూడలకు నులిపురుగుల నివారణ మందు వేయాలి. 6 నెలలు పైబడితే జబ్బ, గొంతు వాపు నివారణ టీకాలు వేయించాలి.

? పుట్టిన మేక పిల్లలను ఎలా రక్షించాలి? – సంతోష్‌కుమార్, గరివిడి

● మేక పిల్లలు ఎక్కువ చలిని తట్టుకోలేవు. సాయంత్రం, రాత్రి వేళల్లో మేక పిల్లలను నాలుగు వైపులా మూసిఉన్న పాకల్లో ఉంచాలి. వెచ్చదనం ఉండేలా చూసుకోవాలి. అప్పుడే పుట్టిన పిల్లలను దుప్పట్లు లేదా గోనె సంచుల్లో ఉంచాలి. చలికి పాలు తాగడం తగ్గిస్తే గ్లూకోజ్, విటమిన్ బీ1 లోపంతో మరణించవచ్చు. ఎక్కువ మోతాదులో పాలు పట్టించాలి.

చూడి జీవాల పోషణలో మెలకువలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: చూడి కట్టిన 3 నెలల తర్వాత జీవాలను వేరుచేసి ప్రత్యేక పాకలో పెంచాలి. పశువులకు రోజుకు కనీసం 150 గ్రా. దాణా ఇవ్వాలి. పాకల్లో అక్కడక్కడా ఖనిజ మిశ్రమ రాళ్లు వేలాడదీసి నాకేట్లు చేస్తే ధాతు లోపం ఉండదు. ఈనిన తర్వాత 6 వారాల పాటు తల్లికి బలమైన గ్రాసం, మిశ్రమ దాణా ఇస్తే పాల దిగుబడి పెరుగుతుంది. పాలివ్వని తల్లులను పిల్లలతో 2- 4 రోజులు ఒకేచోట ఉంచాలని పశు వైద్యురాలు కె.శైలజ తెలిపారు.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వరి, మొక్కజొన్న, పత్తిలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు, ఉద్యాన, కూరగాయ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాల కోసం 94930 84826 నంబరును సంప్రదించాలని వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త తేజేశ్వరరావు తెలిపారు.

అరటిలో పోషక లోపాలతో జాగ్రత్త



కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: అరటి సాగులో పోషక లోపాలు, తెగుళ్ల బెడదతో దిగుబడి తగ్గే అవకాశం ఉంది. మొక్కల మధ్య దూరం తక్కువ ఉంటే చీడపీడలు ఆశిస్తాయని, అవగాహనతో అధిగమించవచ్చని ఉద్యానాధికారిణి సీహెచ్.గిరిజ తెలిపారు.

పొటాష్: ఈ ధాతువు లోపిస్తే ఆకుల అంచు పసుపుగా మారి మొత్తం ఎండిపోతుంది. మొక్కకు 80 గ్రా. చొప్పున మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను 40 రోజుల వ్యవధిలో 4 సార్లు వేయాలి. లీటరు నీటిలో 5 గ్రా. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ కలిపి ఆకులపై చల్లాలి. * **జింకు:** అరటిలో జింకు లోపిస్తే ఈనెల వెంట చారలు వస్తాయి. ఆకు పాలిపోయి అడుగు భాగం ముదురు ఊదా రంగులోకి మారితే ఒక్కో మొక్క మొదళ్లో 10 గ్రాముల జింక్ సల్ఫేట్ వేయాలి. లీటరు నీటిలో జింక్ సల్ఫేట్ కలిపి ఆకులపై పిచికారీ చేయాలి.

గంధకం: ఇది లోపిస్తే లేత ఆకులు ఆకు పచ్చగా మారడానికి ఎక్కువ సమయం పడుతుంది. గంధకం ఉన్న ఎరువు వేయాలి.

బోరాన్: ఈనెలు ఉబ్బెత్తుగా, బిరుసుగా, పెళుసుగా మారితే బోరాన్ లోపం ఉన్నట్లు. ఒక్కో మొక్కకు సోడియం టెట్రా బోరేట్‌ను 25 గ్రా. చొప్పున మొదళ్ల వద్ద వేసి, అనంతరం నీరు పారించాలి.

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

అతిసారం విజృంభణ


వైద్య సేవలపై ఆరా తీస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల పీహెచ్‌సీకి అతిసారం రోగుల తాకిడి ఎక్కువవుతోంది. గుర్ల, గోషాడ, గూడేం, గుజ్జంగివలసకు చెందిన రోగులు ఆసుపత్రిలో చేరుతున్నారు. గుర్ల గ్రామస్థులు ఆర్.సత్యం, ఎం.పాపమ్మ, జి.ఝాన్సీ, గూడేం గ్రామానికి చెందిన యోగేశ్వరరావు, గుజ్జంగివలసకు చెందిన ఆర్.లక్ష్మి అతిసారంతో బాధపడుతున్నారు. వీరికి పీహెచ్‌సీ అధికారి చెన్నయ్ నేతృత్వంలో సిబ్బంది సేవలు అందిస్తున్నారు. డీఎంహెచ్‌వో భాస్కరరావు సోమవారం సేవలపై ఆరా తీశారు. వ్యాధి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పిల్లల బరువు నమోదు తప్పనిసరి

తెర్లాం, న్యూస్‌టుడే: పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను అందించాలని ఐసీడీఎస్ పీవో కె.రాజ్యలక్ష్మి అన్నారు. పెరుమాళిలో అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి మాట్లాడారు. పిల్లల బరువు, ఎత్తు ఎప్పటికప్పుడు తప్పనిసరిగా నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన పెంచాలన్నారు. కేంద్రంలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? లక్ష్మీదాం గ్రామంలోని ఎస్సీ కాలనీలోని కాలువలు పూడుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. - స్థానికులు

● పారిశుద్ధ్య పనులు నిర్వహించి పూడిక తొలగిస్తాం. - బాలాజీరావు, ఈవోపీఆర్డీ

– న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

అభివృద్ధి పనులతో గ్రామాలకు మహర్దశ


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్

రాజాం, గ్రామీణం, తెర్లాం, వంగర, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం నిధులతో పల్లెల్లో భారీ ఎత్తున అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పేర్కొన్నారు. రాజాం మండలం శ్యాంపురం గ్రామంలో సోమవారం 'పల్లె పండగ' కార్యక్రమం నిర్వహించారు. రహదారులకు భూమిపూజ చేసి, ప్రసంగించారు. నియోజకవర్గంలో రూ.30 కోట్లతో రహదారులు, సీసీ కాలువలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. సంక్రాంతిలోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ఆపై కోండ్రు వంగర మండలం సంగాంలో రూ.3 లక్షలతో సీసీ కాలువలకు శంకుస్థాపన చేశారు. ● ప్రతి పల్లె అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. తెర్లాం మండలంలోని పెరుమాళిలో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామాల్లో అందరూ ఐక్యతతో, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేసి ప్రజల సమస్యలు తీర్చాలన్నారు. ఎంపీడీవో రేగి రాంబాబు, సర్పంచి ఎస్.హేమలత, ఎంఈవో జె.త్రినాథరావు, ఏఈలు, నాయకులు పాల్గొన్నారు.

అంతా పల్లె పండగ

మెంటాడ: ఆగూరులో రూ.32 లక్షలు, మల్లేడవలస-రూ.10లక్షలు, అమరాయవలస-రూ.11.50 లక్షలు, బడేవలస-రూ.20.50 లక్షలు, బుచ్చిరాజుపేటలో రూ.18.30 లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎంపీడీవో కూర్మనాథ్ పట్నాయక్ తెలిపారు. ● **గంట్యాడ గ్రామీణం:** గంట్యాడ ఎంపీడీవో ఆధ్వర్యంలో నరవ, నందాం, నీలావతి, జగ్గాపురం, రామవరం గ్రామాల్లో 'పల్లె పండగ' నిర్వహించారు. తెదేపా మండలాధ్యక్షుడు కె.భాస్కరరావు తదితరులు భూమిపూజలు చేశారు. ● **రేగిడి:** గుళ్లపాడు పంచాయతీలో రూ.16లక్షలు విలువైన పనులకు ఈవోపీఆర్డీ సత్యనారాయణ,నాయకులు శంకుస్థాపన నిర్వహించారు. ● **సంతకవిటి, బొండపల్లి:** తలతంపర పంచాయతీలో ఎంపీడీవో కె.సురేష్ కుమార్, బొండపల్లిలోని కెరటాంలో ఎంపీడీవో జి.గిరిబాల ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమాలు జరిగాయి.


పెరుమాళిలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బేబినాయన

చెరువులు మాయమైపోతున్నాయ్

యథేచ్ఛగా ఆక్రమణలు

బొబ్బిలి పట్టణంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు మాయం అవుతున్నాయి. ముందు ఆక్రమించి, ఆపై నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో క్రమంగా చెరువులు కుచించుకుపోతున్నా రెవెన్యూ అధికారులకు పట్టడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఆయకట్టు రైతులు ఫిర్యాదు చేస్తే తప్ప అధికారులు వాటి జోలికి వెళ్లడం లేదు. ఒకవేళ ఆక్రమణలు గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నా వాటిని కూడా తొలగించేస్తున్నారు. దీంతో సాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు రైతులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి


మిలట్రీ కాలనీ చెరువులో అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును తొలగించి, ఇలా మట్టి వేశారు

● కోటి చెరువు గర్భం 200 ఎకరాలు కాగా.. ఇందులో 30 శాతం మేర కబ్జాకు గురైంది. జిరాయితీ భూములుగా తప్పుడు పత్రాలు సృష్టించి కంచెలు, పాకలు వేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కోటి చెరువుకు అనుసరించి ఉన్న మరో చెరువు పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయింది. గొల్లపల్లి వెంగళరాయుడు చెరువును పొలాలుగా మార్చేశారు. గర్భాన్ని ఆక్రమించి పంటలు పండిస్తున్నారు. 200 ఎకరాల మేర చెరువు ఉండగా నలువైపులా ఆక్రమణలు పెరిగిపోయాయి. గతంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి కొంతమేర ఆక్రమణలు గుర్తించి ఆపై వదిలేశారు.

● పట్టణంలో భైరవసాగరాన్ని ఆనుకుని ఉన్న కిచిడిబంద, పక్షులబందలు ఆక్రమణకు గురయ్యాయి. భైరవసాగరంలో మూడేళ్ల క్రితం జిరాయితీ భూములుగా తప్పుడు పత్రాలు సృష్టించి కట్టడాలు చేపడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మిలట్రీ కాలనీ వద్ద ఉన్న చెరువులో కొంతమంది మట్టి వేసి చదును చేస్తున్నారు. ఇక్కడ రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు పాతినా పీకేశారు. సుమారు 10 సెంట్ల వరకు ఆక్రమణకు గురైనట్లు ఆనవాళ్లు ఉన్నాయి.

● బొబ్బిలి మండలంలోని అలజంగిలో 250 ఎకరాల్లో ఉండాల్సిన దాలెందర చెరువు సుమారు 70 ఎకరాల వరకు ఆక్రమణకు గురైనట్లు గ్రామస్థులు చెబుతున్నారు. పొలాలుగా మార్చారని గతంలో ఫిర్యాదు చేశారు. పిరిడిలో ఓ చెరువు కబ్జాకు గురైనట్లు అందిన ఫిర్యాదు మేరకు అధికారులు బోర్డులు పెట్టారు. వాటిని కూడా ఆక్రమణదారులు పీకేశారు. ఆక్రమణల్ని ఉపేక్షించేది లేదని, తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఎం.శ్రీను అన్నారు.

● బొబ్బిలి పట్టణంలోని మేదరబంద చెరువు గర్భం 80 ఎకరాలు. సుమారు 20 ఎకరాల మేరకు కబ్జాకు గురైంది. కొన్ని కుల సంఘాలు పక్కా భవనాలు నిర్మించేందుకు ముందుగా రేకుల షెడ్లు వేశాయి. మరికొంత మంది పాకలు వేసుకున్నారు. దీనిపై పుర, రెవెన్యూ అధికారులు మౌనంగా ఉన్నారు. కౌన్సిల్ సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది.

చర్యలు తీసుకుంటాం

చెరువుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాం. సమగ్ర సర్వే నిర్వహించి బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. అలాగే పట్టణంలోని ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు గురి కాకుండా చూస్తాం. – రామలక్ష్మి, కమిషనర్

వృథాను అరికట్టారు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: బుడతనాపల్లిలోని తాగునీటి కుళాయిలకు ఎట్టకేలకు మూతలు బిగించారు. ఇక్కడ పలు వీధుల్లో కుళాయిలకు మూతలు లేకపోవడంతో నీరు వృథాగా పోతోందని 'ఈనాడు'లో పలుమార్లు వచ్చిన కథనాలకు అధికారులు స్పందించారు.

రహదారి నిర్మాణానికి చర్యలు

స్పందనకు వందనం

బొండపల్లి, న్యూస్‌టుడే: గొల్లుపాలెం నుంచి కొణిస గ్రామానికి రహదారి నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇక్కడ సమస్యపై 'ఈనాడు'లో వరుసగా వచ్చిన కథనాలకు పాలకులు, అధికారులు స్పందించారు. తారు రహదారి నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేశారు. త్వరలో పనులు చేపట్టనున్నట్లు గొల్లుపాలెం సర్పంచి పోతల రమణమ్మ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

పూడికతీత

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం పంచాయతీ ఎస్సీ కాలనీలో సర్పంచి రవ్వా ఈశ్వరరావు, ఉప సర్పంచి రామకృష్ణ ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ కాలనీలోని కాలువల్లో మురుగుతో ప్రజల ఇబ్బందులపై గత నెల 26న 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి స్పందించారు.

ఇలాగైతే రోగాలు రావా?



చీపురుపల్లిలోని శివరాం రహదారికి ఆనుకుని చెత్త పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తను తరలించకపోవడంతో రహదారి పక్కనే పోగులుగా ఉంటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలువ సైతం చెత్తతో నిండిపోయి.. మురుగు పారని దుస్థితి నెలకొంది. దీనిపై పంచాయతీ పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ జి.వేణుగోపాలరావు వద్ద ప్రస్తావించగా.. చెత్తను తరలించి, శుభ్రం చేయిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, చీపురుపల్లి

పగలే వెలుగులు!

గజపతినగరం జాతీయ రహదారిపై పగలు వీధి దీపాలు వెలుగుతున్నాయి. పురిటిపెంట, గజపతినగరం పంచాయతీల సిబ్బంది దీపాలు ఆర్పే బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని, విద్యుత్తును వృథా చేస్తున్నారని స్థానికులు అంటున్నారు. రెండు పంచాయతీల మధ్య సమన్వయ లోపంతో ఇలా జరుగుతోందన్నారు. ఈ విషయాన్ని ఈవోపీఆర్డీ సుగుణాకరరావు వద్ద ప్రస్తావించగా పంచాయతీ అధికారులతో మాట్లాడి సమస్య పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, గజపతినగరం



భోజనం రుచిగా ఉండాలి


చిన్నారులతో మాట్లాడుతున్న మోహనరావు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు వండిపెడుతున్న మధ్యాహ్న భోజనం రుచిగా ఉండాలని, మెనూ అమలు చేయాలని ఉప విద్యాశాఖాధికారి మోహనరావు సూచించారు. సోమవారం అలజంగి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో భోజనాన్ని రుచి చూశారు. తరగతులకు వెళ్లి బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులతో పుస్తకాలు చదివించారు. పదో తరగతి ఫలితాలు మెరుగు పరిచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. నాడు-నేడు పనులు వేగవంతం చేయాలన్నారు.

విద్యార్థులకు సత్కారం

గరివిడి, న్యూస్‌టుడే: ట్రిపుల్‌ఐటీలో సీట్లు సాధించిన గరివిడి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు టి.అమృత వర్షిణి, జి.రేణుకలకు సోమవారం పాఠశాలలో సత్కరించారు. జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు విద్యార్థినులను సత్కరించి.. నగదు ప్రోత్సాహకాలను అందించారు. పదిలో అత్యధిక మార్కులతో మొదటి స్థానంలో నిలిచిన అమృత వర్షిణికి రూ.5 వేలు, రెండో స్థానంలో నిలిచిన రేణుకకు రూ.3 వేలు, మూడో స్థానంలో నిలిచిన రమేష్‌కు రూ.2 వేలు చొప్పున నగదు అందజేశారు. మండల విద్యాశాఖాధికారులు పి.రామారావు, అప్పన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయిని లీలాకుమారి పాల్గొన్నారు.


విద్యార్థులతో జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు తదితరులు

వ్యర్థాల తొలగింపు


మల్లపు చెరువును పరిశీలిస్తున్న అధికారులు

ఈనాడు కథనానికి స్పందన

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం మల్లపు చెరువులో వ్యర్థాలు వేసి కలుషితం చేయడం, ఆక్రమణలకు పాల్పడడంపై 'ఈనాడు'లో సోమవారం 'కలుషితం.. ఆపై ఆక్రమణ' శీర్షికతో వచ్చిన కథనానికి తహసీల్దారు రత్నకుమార్, పంచాయతీ కార్యదర్శి జనార్దనరావు స్పందించారు. ఆ ప్రాంతంలోని వ్యర్థాలను తొలగించారు. సర్వే నిర్వహించి, ఆక్రమణలపై చర్యలు చేపడతామని చెప్పారు ఆర్ఐ అప్పలరాజు, వీఆర్వో హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గోదాం పరిసరాలు బాగు

రేగిడి, న్యూస్‌టుడే: స్థానిక పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాం వద్ద ఎట్టకేలకు పిచ్చి మొక్కలు తొలగించి ముందు భాగంలో గ్రావెల్ వేసి బాగుచేశారు. గతనెల 17న 'అలా వదిలేశారు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు.

ఊచలు ఊడిపోతున్నాయ్



గుర్ల మండల పరిషత్తు భవనం పెచ్చులు, ఊచలు ఊడిపోయి ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు ఏం జరుగుతుందోనని సిబ్బంది ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తిస్తున్నారు. పెద్ద ప్రమాదం జరగకముందే అధికారులు, పాలకులు పట్టించుకోవాలని సిబ్బంది, స్థానికులు కోరుతున్నారు. దీనిపై మండల ఇన్‌ఛార్జి ఏఈ రమేష్ వద్ద ప్రస్తావించగా.. నిధులు మంజూరయ్యాయని నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. – న్యూస్‌టుడే, గుర్ల

రాజాం గ్రామ దేవత ఉత్సవాలు


మొక్కుబడులు చెల్లించేందుకు వెళ్తున్న భక్తులు

రాజాం, న్యూస్‌టుడే: ప్రతీ రెండేళ్లకోసారి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే రాజాం గ్రామ దేవత ఉత్సవాలు చివరి అంకానికి చేరాయి. మంగళవారం ఉదయం భావిరతమ్మ ఘటం ఎత్తాక బురదల పోలమ్మ ఘటం తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు. బురదల పోలమ్మ ఘటం అనుపోత్సవంతో అధికారికంగా ఉత్సవాలు ముగుస్తాయి. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం 6 గంటలకు మొదలైన దుర్గాదేవి ఘటం తిరువీధి ఉత్సవం సోమవారం ఉదయం 6 గంటల వరకూ సాగింది. వనం వద్ద నిర్వహించిన అనుపోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

పద్మజ కవితకు పురస్కారం



గంట్యాడ, న్యూస్‌టుడే: గంట్యాడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని కె.పద్మజ విజయనగరం ఉత్సవాల్లో కవితా విభాగంలో ప్రతిభ కనబరిచారు. భారత ఖ్యాతి కీర్తి పతాక అంశంపై ఆమె కవిత రాసి, స్వరపరిచి ఆలపించారు. ఎం.ఆర్ సాంస్కృతిక కళాశాల ప్రిన్సిపల్ జనార్దననాయుడు ఆధ్వర్యంలో సాహితీవేత్తల నుంచి పురస్కారం అందుకున్నారు.

బాధ్యతల స్వీకరణ

గరివిడి, చీపురుపల్లి గ్రామీణం: గరివిడి మేజర్ పంచాయతీ ఈవోగా ఎస్.నాగమణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చీపురుపల్లి ర.భ.శాఖ జేఈగా కె.మురళీ నియమితులయ్యారు. ● **రేగిడి:** సంకిలి ప్రాథమిక సహకార పరపతి సంఘం కార్యదర్శిగా జి.రాజకుమార్‌ను నియమించారు.

రహదారి, కాలువలు నిర్మించండి

తెర్లాం, న్యూస్‌టుడే: తమ వీధుల్లో రహదారులు, కాలువలు లేవని, ఏళ్లుగా అవస్థలు పడుతున్నా పట్టించుకున్న నాథుడు లేడని పెరుమాళి గ్రామ ఎస్సీ వీధులకు చెందిన పలువురు మహిళలు ఎమ్మెల్యే బేబినాయన ముందు వాపోయారు. 'పల్లె పండగ' కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం గ్రామానికి వచ్చిన ఆయన్ను కలిసి సమస్యలు విన్నవించారు. ఇటీవల నిర్మించిన ఇళ్లకు రహదారి వేస్తున్నారని, ఇలాగైతే ఎలా అని పేర్కొన్నారు. వీధుల్లో రహదారులు, కాలువలను తప్పనిసరిగా నిర్మిస్తామని ఎమ్మెల్యే వారికి నచ్చజెప్పారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వంగర, న్యూస్‌టుడే: వంగర మాజీ సర్పంచి రామారావు నాయుడు మృతిచెందిన సంగతి విదితమే. ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్‌తోపాటు పలువురు తెదేపా నాయకులు సోమవారం పరామర్శించారు. అలాగే ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌పాటు ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శనరావు తదితరులు రామారావునాయుడు చిత్రపటానికి పూలమాలలు వేశారు.

సాగునీరు అందించాలి

వంగర, న్యూస్‌టుడే: తోటపల్లి పాత కుడి కాలువ ద్వారా శివారు గ్రామాల పొలాలకు సాగునీరు అందించాలని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, ఎంపీపీ సురేష్‌ముఖర్జీ అన్నారు. వంగరలో విలేకరులతో మాట్లాడారు. సాగునీరు లేక బంగారువలస, రుషింగి, కొప్పరవలస, తలగాం, మద్దివలస, ఎం.ఎస్.పురం తదితర గ్రామాల్లో సుమారు 4వేల ఎకరాల వరి పంట చేతికి వచ్చే దశలో ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు.

లారీ బోల్తా.. రాకపోకలకు ఇక్కట్లు


నిలిచిన వాహనాలు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పారాది సమీపంలో మూడు రోజుల కిందట కర్రల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి పొలంలో బోల్తాపడింది. దాన్ని యంత్రాలతో తీసి రహదారిపైనే ఉంచారు. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. సోమవారం మధ్యాహ్నం గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులంతా పైడితల్లి పండగ బందోబస్తులో ఉండడంతో వాహనదారులే దిగి, ట్రాఫిక్‌ను చక్కదిద్దారు.

తప్పిన పెను ప్రమాదం



గంట్యాడ గ్రామీణం: మదనాపురం ఆదర్శ పాఠశాల సమీపంలో సోమవారం కారు అదుపు తప్పి రహదారి పక్కనున్న విద్యుత్తు స్తంభాలను ఢీకొట్టింది. ఘటనలో రెండు స్తంభాలు వాలిపోయాయి. కారులో ఉన్న వాహన చోదకుడికి ఎటువంటి గాయాలు కాలేదు.

బస్సులో పొగలు

రేగిడి, న్యూస్‌టుడే: పాలకొండ నుంచి రాజాం వెళ్తున్న ఆర్టీసీ బస్సులో సోమవారం పొగలు రావడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. బస్సు సంకిలి వచ్చే సరికీ టైర్ల వద్ద పొగతోపాటు కాలిన వాసన రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రయాణికులను దింపి, వేరే బస్సులో పంపించారు.

అందుబాటులోకి తీసుకురావాలి

బొబ్బిలి, న్యూస్‌టుడే: కోర్టు ఫీ స్టాంపులను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులోకి తీసుకురావాలని, రెండు నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని భారత న్యాయవాదుల సంఘ జిల్లా అధ్యక్షుడు (ఐఎల్) కండాపు ప్రసాదరావు కోరారు. సోమవారం పట్టణంలో విలేకర్లతో మాట్లాడారు.

17న పనులు ప్రారంభం

గజపతినగరం, న్యూస్‌టుడే: పురిటిపెంట, జిన్నాం, మరుపల్లి పంచాయతీల్లో పలు అభివృద్ధి పనులను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈనెల 17న ప్రారంభిస్తారని ఎంపీడీవో బి.కళ్యాణి తెలిపారు.

పోలీసుల శ్రమదానం

బొండపల్లి: బొండపల్లి జాతీయ రహదారిపై ఆదివారం చెట్లు కూలిపోయాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ఏఎస్ఐ గోపీనాథరావు, కానిస్టేబుల్ సాగర్ కొమ్మల్ని తొలగించారు.

వృద్ధాశ్రమానికి విరాళం

చీపురుపల్లి: గోపన్నవలస గ్రామానికి చెందిన సత్తారు చంద్రశేఖర్, శ్రావణి దంపతులు వారి కుమార్తె హన్విత పుట్టినరోజు సందర్భంగా చీపురుపల్లిలోని బాపూజీ వృద్ధాశ్రమానికి రూ.10 వేలు విరాళం అందజేశారు.

ఉపాధి హామీ పనులపై అవగాహన

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి పనులతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. డీఆర్ఎన్‌వలస గ్రామంలో సోమవారం వేతనదారులు, సిబ్బందికి ఉపాధి పనుల ప్రణాళికలపై అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధికి పనులు గుర్తించాలని, ఆపై ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికీ వంద రోజులు పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఏపీవో సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

138 పనులకు రూ.8.42 కోట్లు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో గ్రామాల్లో కొత్తగా సిమెంటు కాలువల నిర్మాణాలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ డిల్లీశ్వరరావు తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 138 పనులకు రూ.8.42 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. వీటితో సిమెంటు రహదారుల పక్కన కొత్తగా మురుగు కాలువలు నిర్మిస్తామని చెప్పారు.

18న జిల్లా పాడి రైతుల సదస్సు


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

గంట్యాడ, న్యూస్‌టుడే: వ్యవసాయ అనుబంధ రంగంలో కీలకమైన పాడి పరిశ్రమపై ఆధారపడ్డ రైతులకు కూలి గిట్టుబాటు కావడంలేదని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, పాడిపరిశ్రమ సంఘ ప్రతినిధి బుద్ధరాజు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18న జామిలో పాడిరైతుల సమస్యలపై అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు తెలిపారు. పాడిరైతులకు మేలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. పాడికి ప్రోత్సాహక ధర ఇవ్వాలని డిమాండు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాడి రైతులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గొంప కృష్ణమూర్తి, ఎస్.గోపాలం, వివిధ ప్రాంతాలకు చెందిన పాడిరైతులు పాల్గొని సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించారు.

'మా పిల్లల టీసీలు ఇచ్చేయండి'


పాఠశాల వద్దకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: సీబీఎం బాలికోన్నత పాఠశాలలో చదువుతున్న తమ పిల్లల టీసీలు ఇవ్వాలంటూ తల్లిదండ్రులు సోమవారం పాఠశాలకు చేరుకుని ప్రధానోపాధ్యాయురాలు సునేత్రి వద్ద పట్టుబట్టారు. ప్రస్తుతం పాఠశాలలో తాను మాత్రమే ఉన్నందున అంతమందికి సకాలంలో ఇవ్వలేనని ఆమె బదులిచ్చారు. దీంతో కొంతసేపు వాగ్వాదం జరిగింది. మరోవైపు పాఠశాల కన్వీనర్, కరస్పాండెంటు విద్యార్థులను ఇబ్బంది పెట్టకుండా టీసీలు ఇవ్వాలని హెచ్ఎంను కోరారు. తనకు విజయనగరం సీబీఎం పాఠశాలకు డిప్యుటేషన్ వేశారని, అక్కడ యాజమాన్యం తనను చేర్పించుకోమని చెబుతున్నారని ఆమె ఆయన్ను నిలదీశారు. స్పష్టత ఇస్తే టీసీలు ఇచ్చేస్తామన్నారు. సమన్వయ లోపంతో ఇబ్బందులు వస్తున్నాయని తల్లిదండ్రులు వాపోయారు.

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట



పుష్పాలంకరణ సేవ

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్య క్షేత్రం రామతీర్థం దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో పుష్పాలంకరణ సేవ నిర్వహించారు. ద్వాదశ ఆరాధన, సప్తావరణ సేవ చేపట్టారు. అనంతరం అర్చకులు వేంకటేశ్వర స్వామివారి పవళింపు కార్యక్రమం జరిపించారు.

పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ



కంప్యూటర్లు అందజేస్తున్న దాతలు

కొత్తవలస, న్యూస్‌టుడే: కాటకాపల్లి పంచాయతీ శివారు గొల్ల పేట ప్రాథమికోన్నత, చినరావుపల్లి ప్రాథమిక పాఠశాలలకు గొల్లపేట గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త దంపతులు పీతల కృష్ణమ్మ, రామకృష్ణారావు, కుమారులు దినేష్, కిశోర్ సోమవారం కంప్యూటర్లను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు వీపీ ప్రసాదరావు, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల మండలం తంగుడిబిల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినులు విజయనగరం ఉత్సవాల్లో చేసిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. శిక్షణ ఇచ్చిన గణిత ఉపాధ్యాయుడు బంగారయ్యకు జిల్లా ఖజానా శాఖ అధికారి ఎ.ఎస్.కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డీడీ బి.రామానందం ఆదివారం ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు.



బంగారయ్యకు ప్రశంసాపత్రం అందజేస్తున్న జిల్లా ఖజానా అధికారి ఎ.ఎస్.కుమార్

10 వేల మందికి తేనీరు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పైడితల్లి పండగను పురస్కరించుకుని గురజాడ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం కోట కూడలిలో 10 వేల మంది భక్తులకు ఉచితంగా తేనీరు పంపిణీ చేసినట్లు విజ్ఞాన కేంద్రం నిర్వాహకుడు శ్రీనివాసరావు తెలిపారు. యూటీఎఫ్ నాయకులు రమేష్‌చంద్ర పట్నాయక్, జేఏవీఏకే.ఈశ్వరరావు, ఎస్ఎఫ్ఐ నాయకుడు రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


18న పాడి రైతుల సదస్సు

వేపాడ, న్యూస్‌టుడే: జామి మండలంలో ఈ నెల 18న నిర్వహించనున్న పాడి రైతుల సదస్సుకు పెద్దఎత్తున హాజరుకావాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్.జగన్ కోరారు. సోమవారం కొండగంగుబూడి, పీకేఆర్ పురం, ఎస్.కె.ఎస్.ఆర్.పురం గ్రామాల రైతులతో సమావేశమయ్యారు. పశువులన్నింటికీ ఉచిత బీమా, రాయితీలో దాణా, మందులు అందించాలని డిమాండ్ చేశారు.

రండి... ప్రభుత్వం ఏర్పాటు చేయండి

ఒమర్ అబ్దుల్లాకు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానం

శ్రీనగర్: కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) నేత ఒమర్ అబ్దుల్లాను లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆహ్వానించారు. ఈ నెల 16న శ్రీనగర్‌లోని ఎస్‌కేఐసీసీలో ఉదయం 11.30 గంటలకు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తానని ఒమర్ అబ్దుల్లాకు సోమవారం పంపిన లేఖలో లెఫ్టినెంట్ గవర్నర్ తెలిపారు.



ఎన్సీ శాసనసభా పక్ష నేతగా ఒమర్ ఎన్నికైన అంశాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా ఈ నెల 11న తనకు తెలియజేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్, సీపీఎం, ఆప్‌లతో పాటు అయిదుగురు స్వతంత్ర ఎమ్మెల్యేలు పంపిన మద్దతు లేఖలు కూడా అందాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను కేంద్రం ఆదివారం తొలగించింది. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానం పంపించారు. మనోజ్ సిన్హా నుంచి లేఖ అందిన విషయాన్ని ఒమర్ అబ్దుల్లా సామాజిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా వెల్లడించారు.



పొద్దున లేవగానే ఈ ప్రశ్న వేసుకోండి

నిన్నటికన్నా ఈరోజు నన్ను నేను ఎంత మెరుగుపరుచుకోగలనని ప్రతిఒక్కరూ పొద్దున లేవగానే ప్రశ్నించుకోవాలి. రోజంతా మీరు సానుకూల దృక్పథంతో ఉండటంతోపాటు మీ లక్ష్యాలు, విలువలకు అనుగుణంగా పనిచేయడానికి అవసరమైన ఉత్సాహాన్ని, ప్రోత్సాహాన్ని ఇది అందిస్తుంది. స్వీయపురోగతి కోసం మీరు చేసే చిన్న చిన్న ప్రయత్నాలే కాలక్రమంలో అర్థవంతమైన మార్పును తీసుకొస్తాయి.

– ల్యూక్ ఆడమ్స్, మైండ్ గ్రోత్ మెంటార్

14 ఎత్తయిన పర్వతాలను అధిరోహించిన నేపాల్ యువకుడు

- నిమా రింజి షెర్పా ఘనత

కాఠ్‌మాండూ: ప్రపంచంలో అత్యంత ఎత్తయిన 14 పర్వతాలను అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా నేపాల్‌కు చెందిన నిమా రింజి షెర్పా(18) రికార్డు సృష్టించారు. గత వారం ఈ యువకుడు చైనాలోని 8,027 మీటర్ల (26,335 అడుగుల) ఎత్తైన షిషపంగ్మా పర్వతాన్ని అధిరోహించి ప్రపంచంలో 8,000 మీటర్లకు పైగా (26,247 అడుగులకు పైగా) ఎత్తున్న పర్వతాలను అధిరోహించాలన్న కలను నెరవేర్చుకున్నాడు. గతంలో 30 ఏళ్ల వయసున్న ఓ షెర్పా ఈ ఘనత సాధించారు. మరోవైపు, నేపాల్ చేరుకున్న నిమా రింజీకి రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ దేశ పర్యాటక శాఖ మంత్రి బద్రీ ప్రసాద్ పాండే సహా పలువురు ఘనంగా స్వాగతం పలికారు.



నిమా రింజిని ఎత్తుకున్న తండ్రి మినిమా షెర్పా

1,000 వీసాలకు 40 వేల దరఖాస్తులు

ఆస్ట్రేలియా వర్కింగ్ హాలిడే మేకర్ వీసా కార్యక్రమానికి భారీ స్పందన

దిల్లీ: ఆస్ట్రేలియా ప్రవేశపెట్టిన వర్కింగ్ హాలిడే మేకర్ వీసా కార్యక్రమం కింద అందుబాటులో ఉంచిన 1,000 స్పాట్‌లకు రెండు వారాల్లోనే 40 వేల మంది భారతీయులు దరఖాస్తు చేసుకున్నారు. ఆస్ట్రేలియా వలసల శాఖ సహాయమంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.




ఈ వీసా పొందిన వారు ఆ దేశంలో 12 నెలల పాటు ఉండొచ్చు. ఆ సమయంలో ఉద్యోగం చేయడానికి, చదువుకోవడానికి, లేదా నివాసం ఉండడానికి వారిని అనుమతిస్తారు. 18-30 ఏళ్ల వయసున్న భారతీయులు దరఖాస్తు చేసుకోవచ్చు. వీసా పొందిన వారు వచ్చే ఏడాది ప్రారంభంలో ఆస్ట్రేలియాకు వెళ్లొచ్చు.

ఇజ్రాయెల్‌పై

విరుచుకుపడ్డ హెజ్‌బొల్లా

- బిన్యమిన సైనిక స్థావరంపై దాడి
- నలుగురు ఐడీఎఫ్ సైనికుల మృతి

డెయిర్ అల్-బలా: ఇజ్రాయెల్ వరుస దాడులు తీవ్ర నష్టం కలిగించినా, అధినేత హసన్ నస్రల్లా సహా కీలక కమాండర్లు మరణించినా తాము వెనక్కి తగ్గేది లేదన్న సందేశాన్ని 'హెజ్‌బొల్లా' తీవ్రవాద గ్రూప్ పంపించింది. ఆది, సోమవారాల్లో భీకర స్థాయిలో ఉత్తర ఇజ్రాయెల్‌పై విరుచుకుపడింది. ఒక్క సోమవారమే ఏకంగా 1,200 డ్రోన్లను ప్రయోగించింది. దీంతో ఇజ్రాయెల్ వ్యాప్తంగా 182 ప్రాంతాల్లో సైరన్లు మోగాయి. మూడు క్షిపణులను కూడా లెబనాన్ నుంచి ప్రయోగించారని, వాటిని అడ్డుకున్నామని ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) పేర్కొంది. 221 డ్రోన్లు మాత్రమే ఇజ్రాయెల్‌లో ల్యాండయ్యాయని, మిగతావాటిని ధ్వంసం చేశామని తెలిపింది. మరోవైపు ఆదివారం రాత్రి హెజ్‌బొల్లా ప్రయోగించిన డ్రోన్లు కలకలం సృష్టించాయి. ఇవి హైఫా నగరం సమీపంలోని బిన్యమిన సైనిక స్థావరాన్ని తాకాయి. ఈ ఘటనలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు మృతిచెందగా, దాదాపు 67 మంది గాయపడ్డారు. ఇందులో సాధారణ పౌరులూ ఉన్నారు. ఈ దాడిలో ఐడీఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జి హలేవి మృతి చెందినట్లు తొలుత ప్రచారం మొదలైంది. కొద్దిసేపటి తర్వాత ఆ ప్రచారం తప్పంటూ జెరూసలెం పోస్ట్ ఓ కథనం ప్రచురించింది. దాడి జరిగిన ప్రదేశం ఐడీఎఫ్ గోలానీ బ్రిగేడ్‌కు చెందిన శిక్షణ శిబిరంలోని భోజనశాలగా తెలుస్తోంది. డ్రోన్ల దండు విరుచుకుపడటంతో ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థలు నిర్వీర్యమైపోయినట్లు సమాచారం. సైరన్లు మోగలేదు. నలుగురు సైనికులే చనిపోయారని ఇజ్రాయెల్ చెబుతుండగా, ఈ సంఖ్య భారీగా ఉండొచ్చని హెజ్‌బొల్లా వర్గాలు పేర్కొంటున్నాయి. లెబనాన్‌తో పోరు ప్రారంభమైన తర్వాత ఈ స్థాయిలో ఇజ్రాయెల్ సైనికులను లక్ష్యంగా చేసుకొని హెజ్‌బొల్లా దాడి చేయడం ఇదే ప్రథమం. ఇప్పటివరకు హెజ్‌బొల్లా పట్టున్న ప్రాంతాలనే లక్ష్యంగా చేసుకున్న ఐడీఎఫ్. ఆదివారం ఉత్తర లెబనాన్‌లోని ఓ అపార్టుమెంట్‌పై దాడి చేసింది. ఇందులో 21 మంది ప్రాణాలు కోల్పోయారని లెబనాన్ రెడ్‌క్రాస్ తెలిపింది.



హెజ్‌బొల్లా దాడి చేసిన బిన్యమిన సైనిక స్థావరం

- ■ సెంట్రల్ గాజాలోని ఓ పాఠశాలపై ఆదివారం రాత్రి ఐడీఎఫ్ జరిపిన దాడిలో పలువురు చిన్నారులు సహా 20 మంది మృతి చెందారు. డెయిర్ అల్-బలా ప్రాంతంలోని అల్ అక్సా ఆసుపత్రి ప్రాంగణంపై చేసిన దాడిలో నలుగురు పాలస్తీనియన్లు మృతి చెందారు.
- ■ లెబనాన్‌లోని నబాటియాలో హెజ్‌బొల్లా రద్వాన్ దళానికి చెందిన సీనియర్ హెజ్‌బొల్లా నేత మహమ్మద్ కమేల్ నయీమ్‌ను హతమార్చినట్లు ఐడీఎఫ్ పేర్కొంది.
- ■ లెబనాన్‌లో శాంతి పరిరక్షణ దళంపై దాడులను ఐరోపా యూనియన్ ఖండించింది. లెబనాన్‌లో తాము జరుపుతున్న సైనిక ఆపరేషన్లను ఐరాస దళాలు అడ్డుకుంటున్నాయంటూ ఇజ్రాయెల్ చేసిన ఆరోపణలను తప్పుపట్టింది.

తైవాన్ చుట్టూ చైనా భారీ సైనిక విన్యాసాలు

బీజింగ్/తైపీ: తైవాన్ స్వతంత్రతను పదేపదే ప్రశ్నిస్తూ హెచ్చరికలకు దిగుతున్న చైనా సోమవారం భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. దీని కోసం ద్వీపదేశమైన తైవాన్ చుట్టూ ఆర్మీ, నేవీ, వాయుసేన, క్షిపణి బలగాలను మోహరించింది. సముద్ర జలాల్లో విమానవాహక నౌకలను రంగంలోకి దించింది. పొరుగు దేశాన్ని దాదాపు అన్నివైపుల నుంచి దిగ్బంధించినట్లుగా రోజంతా కొనసాగించిన యుద్ధ అభ్యాసాలను సాయంత్రానికి ముగించినట్లు చైనా సైన్యం పీఎల్‌ఏ ప్రకటించింది. 'జాయింట్ స్వార్డ్-2024బి' పేరుతో నిర్వహించిన సమీకృత సంయుక్త విన్యాసాల్లో అన్ని విభాగాల శక్తి సామర్థ్యాలను పరీక్షించినట్లు పీఎల్‌ఏ అధికార ప్రతినిధి, సీనియర్ కెప్టెన్ లీ షీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ భారీ విన్యాసాలను తైవాన్‌కు హెచ్చరికగా అభివర్ణించారు. 'తైవాన్ ఏ దేశానికీ అధీనం కాదు' అంటూ నాలుగు రోజుల క్రితం జాతీయ దినోత్సవం సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు లై చింగ్ చేసిన ప్రసంగంపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. చైనా భారీ సైనిక విన్యాసాలను తైవాన్ విదేశాంగ మంత్రి ఖండించారు. విన్యాసాల సందర్భంగా తమ గగనతల హద్దులను చైనా అతిక్రమించిందని తైవాన్ సైన్యం ఆరోపించింది. ఒకేరోజు 125 యుద్ధ విమానాలతో విన్యాసాల నిర్వహించడం గతంలో జరగలేదని తెలిపింది.



తైవాన్ జలాల్లో చైనా నౌక

ముంబయి నుంచి బయల్దేరే

మూడు విమానాలకు బాంబు బెదిరింపులు

- న్యూయార్క్ సర్వీసు దిల్లీకి దారి మళ్లింపు
- అన్నీ ఉత్తుత్తివేనని తేల్చిన పోలీసులు

దిల్లీ, ముంబయి: దేశ వాణిజ్య రాజధాని ముంబయి నుంచి వెళ్లే మూడు అంతర్జాతీయ విమాన సర్వీసులకు సోమవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. ముంబయి నుంచి న్యూయార్క్ బయలుదేరిన ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు రావడంతో అత్యవసరంగా దారి మళ్లించి, దిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ చేశారు. ఆ సమయంలో అందులో 239 మంది ప్రయాణికులు, 19 మంది సిబ్బంది ఉన్నారు. సిబ్బంది, ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని, ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ విమానం మంగళవారం అమెరికా బయలుదేరనుంది. బాంబు బెదిరింపులు వచ్చిన రెండు ఇండిగో విమాన సర్వీసుల్లో ఒకటి మస్కట్, మరొకటి జెడ్డా వెళ్లాల్సి ఉంది. ఈ మూడు విమానాల్లో ఎలాంటి అనుమానిత, పేలుడు పదార్థాలు లభించలేదని పోలీసులు స్పష్టంచేశారు. ఇండిగో విమానాలు రెండూ కొన్ని గంటలు ఆలస్యంగా గమ్యస్థానాలకు బయలుదేరాయి. పరిస్థితిని సమీక్షించడానికి కేంద్ర పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ దిల్లీ విమానాశ్రయాన్ని సందర్శించారు.

ఎయిరిండియా కోల్‌కతా సర్వీసులో సాంకేతిక సమస్య

దిల్లీ నుంచి కోల్‌కతా వెళ్లాల్సిన ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఆ విమానం వెనక్కి వచ్చి దేశ రాజధానిలో దిగింది. విమానం గాల్లోకి ఎగిరిన అనంతరం ముందు వైపు చక్రంలో సమస్య తలెత్తింది. దీంతో విమానాశ్రయంలో అత్యవసర పరిస్థితి ప్రకటించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అనంతరం విమానం సురక్షితంగా దిగిందని వెల్లడించాయి. విమానంలో ఎంతమంది ప్రయాణికులు ఉన్నారో తెలియరాలేదు. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు ఎయిరిండియా వర్గాలు తెలిపాయి.

థరూర్‌పై మరో 4 వారాలు చర్యలొద్దు: సుప్రీంకోర్టు

దిల్లీ: ప్రధాని మోదీని 'శివలింగంపై తేలు'గా పేర్కొన్న వ్యవహారంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌కు సుప్రీంకోర్టులో మరోసారి ఉపశమనం లభించింది. ఆయనపై నమోదైన పరువునష్టం కేసులో విచారణ కోర్టు చర్యలు తీసుకోకుండా గత నెల 10న తాను విధించిన స్టేను సుప్రీంకోర్టు మరో 4 వారాలపాటు పొడిగించింది. జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్‌ల ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

ట్రంప్ ర్యాలీ వద్ద ఆయుధాలున్న వ్యక్తి అరెస్టు

లాస్ ఏంజెలెస్: కాలిఫోర్నియా దక్షిణ ప్రాంతంలోని కోచెల్లాలో శనివారం జరిగిన అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ర్యాలీ వద్దకు గన్‌లు, నకిలీ పాస్‌పోర్టుతో వచ్చిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. విచారణ అనంతరం 5,000 డాలర్ల పూచీకత్తుతో బెయిలుపై విడుదల చేశారు. నిందితుడిని నెవడాలోని లాస్ వెగాస్‌కు చెందిన 49ఏళ్ల వ్యక్తిగా గుర్తించారు. అతడు రిజిస్టరుకాని నల్ల రంగు ఎస్‌యూవీలో ట్రంప్ ర్యాలీ జరిగే ప్రదేశానికి వచ్చాడు. తనిఖీల సందర్భంగా కారులో షాట్ గన్, లోడెడ్ హ్యాండ్ గన్, పేలుడు సామగ్రి, పలు నకిలీ పాస్‌పోర్టులు లభించాయి. నిందితుడు తనను తాను జర్నలిస్టుగా పేర్కొన్నాడు. అయితే ఆధారాలను చూపలేదు. డ్రైవింగ్ లైసెన్సు వేరే పేరుతో ఉంది. అతడు ఔటర్ సెక్యూరిటీ చెక్ పాయింట్‌ను దాటుకుని ఇన్నర్ సెక్యూరిటీ పాయింట్ వద్దకు వచ్చాడు. అక్కడే తనిఖీల్లో దొరికాడు. నిందితుడిని అరెస్టు చేసే సమయానికి ఇంకా ర్యాలీ వద్దకు ట్రంప్ రాలేదు. ఈ ఘటన వల్ల ర్యాలీకి ఎటువంటి అంతరాయం కలగలేదని పోలీసులు తెలిపారు. పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగినప్పటి నుంచి ఆయన ర్యాలీలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

సందడే.. సందడి

విజయనగరం ఉత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం రాత్రి అయోధ్య మైదానంలో జరిగింది. హోం మంత్రి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్సవాలను జిల్లా యంత్రాంగం విజయవంతంగా నిర్వహించిందన్నారు. అనంతరం కమిటీ సభ్యులు హోం మంత్రితో పాటు అశోక్ గజపతిరాజు, కలెక్టర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్ జిందాల్ తదితరులను సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. యువగాయకుడు కార్తీక్ పాటలతో అలరించారు.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్, మయూరికూడలి, ఉడాకాలనీ, పట్టణం, గ్రామీణం, కంటోన్మెంట్, రింగురోడ్డు, కోట



హోం మంత్రి, కలెక్టర్, ఎస్పీను సత్కరిస్తున్న అశోక్ గజపతిరాజు, ఎంపీ కలిశెట్టి



చదురుగుడి వద్ద భక్తుల తాకిడి



ఆకట్టుకున్న ప్రదర్శన

దుష్టసంహారిణి.. దుర్గారూపిణి



మహిళల కోలాటం



నవదుర్గల ప్రదర్శన

శృంగవరపుకోట, లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలో సోమవారం రాత్రి దుర్గాదేవి అనుపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వాహనంలో ఊరేగించారు. అమ్మవారి విగ్రహం ముందు కొమ్ముల నృత్యం, నవదుర్గలు, కేరళ కళాకారులతో కథాకళి, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. ◆ ఎల్.కోటలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు డప్పులు, మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పుల మధ్య ప్రత్యేక రథంపై అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు.



రథంపై అమ్మవారి విగ్రహం

నగదు పురస్కారం

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: పదో తరగతిలో 587 మార్కులు సాధించిన ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని మల్లు కావ్యశ్రీకి సోమవారం సంకల్ప ట్రస్టు ప్రతినిధులు రూ.10 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు.



మూడు టన్నుల చేపలు మృత్యువాత

జామి, న్యూస్‌టుడే: జామి మండలం అన్నమరాజుపేటలోని పద్మనాభరాజు చెరువులో భారీగా చేపలు మృతి చెందుతున్నాయి. తెగుళ్లు సోకి అయిదు రోజులుగా మూడు టన్నుల చేపలు మృతి చెందాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 250 ఎకరాలు విస్తీర్ణంగల ఈ చెరువులో ఇంగ్లాండ్ మత్స్యకార సొసైటీ సభ్యులు చేపలు పెంచుతున్నారు. చనిపోయిన వాటికి పరీక్షలు చేయించగా.. శంఖు, రెడ్‌విల్స్ వ్యాధి సోకినట్లుగా నిర్ధారించారని బాధితులు చెబుతున్నారు. దీనిపై జిల్లా మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్ సంతోషకుమార్ వద్ద ప్రస్తావించగా.. నీరు కలుషితమవడంతో ఈ పరిస్థితి వచ్చిందని, చనిపోయిన చేపలకు నష్టపరిహారం ఇవ్వలేమన్నారు. పెంచుకోవడానికి ఉచితంగా 25 వేల చేప పిల్లలు ఇవ్వనున్నట్లు తెలిపారు.



పద్మనాభరాజు చెరువులో మృతిచెందిన చేపలు



ముంజేరులో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగమాధవి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజు

కూటమి పాలనలో అభివృద్ధి పండగ

భోగాపురం, కొత్తవలస, లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కూటమి పాలనలో ప్రతి పల్లె అభివృద్ధి పండగ చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. సోమవారం పల్లెపండగ కార్యక్రమంలో భాగంగా ముంజేరులో బీటీ రహదారి, కొండ్రాజుపాలెం నుంచి చోడిపిల్లిపేటకు బీటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. వైకాపా పాలనలో విధ్వంసాలు చూశామని, నేడు శాంతియుత పాలన కనిపిస్తోందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నాయకులు వెంకటసత్యం, వి.రమణ, పీఆర్ డీఈ అర్జునప్పారావు, ప్రాజెక్టు డీఈ శ్రీనివాసరావు, ఎంపీడీవో కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ◆ కొత్తవలస మండలం చినరావుపల్లి, కాటకాపల్లి పంచాయతీల్లో సిమెంటు రహదార్ల నిర్మాణానికి ఆయా ప్రజా ప్రతినిధులు భూమిపూజ చేశారు. చినరావుపల్లిలో సర్పంచి బి.దేముడు, మాజీ సర్పంచి బి.రమణ, కాటకాపల్లిలో సర్పంచి కృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు పరదేశినాయుడు, మాజీ సర్పంచి ఆర్.పి.నాయుడు తదితరులు పాల్గొన్నారు. ◆ ఎల్.కోట మండలం ఖాసాపేటలో రూ.1.17 కోట్లు, రంగరాయపురంలో రూ.61 లక్షల ప్రగతి పనులకు సోమవారం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి శంకుస్థాపన చేశారు. వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న పనుల వివరాల సమాచార బోర్డులను తిలకించారు. ఎంపీడీవో అప్పారావు, ఉపాధిహామీ ఏపీడీ శారదాదేవి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త ఒబ్బిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

ప్రభుత్వ ఉత్తర్వులపై బ్రాహ్మణ కమిటీ హర్షం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: దేవాలయాల్లో పాలక మండలి సభ్యులుగా బ్రాహ్మణుల నియామకం, అర్చకులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై తెదేపా బ్రాహ్మణ సాధికార కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఇందులో భాగంగా అశోక్ బంగ్లాలో సోమవారం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జునను కమిటీ నాయకులు సన్మానించారు. రాకేష్‌శర్మ, దవల వెంకటరావు, ద్వాదశి వేణు, మర్ల రవి, తాతా రామారావు, ద్వారక వాసు, నందగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే అదితి, నాగార్జునను సన్మానిస్తున్న తెదేపా బ్రాహ్మణ సాధికార కమిటీ నాయకులు

కొత్తవలస మాజీ ఎంపీపీ మృతి

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మాజీ ఎంపీపీ పొలమరశెట్టి రాజన్న (76) అనారోగ్యంతో చికిత్స పొందుతూ విశాఖపట్నంలోని ఓ ఆసుపత్రిలో సోమవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఆయన తెదేపా ఆవిర్భావం నుంచి కీలక నేతగా వ్యవహరించారు. మండల వ్యవస్థ ఏర్పాటయ్యాక కొత్తవలస మండలానికి మొట్టమొదటి ఎంపీపీగా ఎన్నికయ్యారు. టీఎన్‌టీయూసీ (తెలుగునాడు ట్రేడ్ యూనియన్) రాష్ట్ర అధ్యక్ష, జిల్లా ఉపాధ్యక్షుడిగా పదవులు చేపట్టారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు, ప్రస్తుత సీఎం చంద్రబాబు, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు తదితరులకు అత్యంత ఆప్తుడిగా పేరుగాంచారు. రాజన్న మృతిపై ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మంగళవారం మంగళపాలెంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



రాజన్న (పాతచిత్రం)

ఘనంగా చక్రస్నానం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోటలో నిర్వహిస్తున్న వేంకటేశ్వరస్వామి దివ్యోత్సవాల్లో భాగంగా సోమవారం వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారికి చక్రస్నానం నిర్వహించారు. మహిళలు కలశాలతో కోనేరు వద్దకు చేరుకున్నారు. వేదపండితులు అక్కాజోస్యుల శ్రీహరిశర్మ పర్యవేక్షణలో చక్రస్నానమాచరింపజేశారు.



కలశాలతో కోనేరుకు వెళ్తున్న భక్తులు

ప్రమాదం తప్పింది..

స్పందనకు వందనం


లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎల్.కోట మండలం కిత్తన్నపేట గ్రామంలో వినియోగంలో లేని రక్షిత మంచినీటి ఇనుప పైపు ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారిలో పైపు పైకిలేచి ప్రమాదకరంగా ఉందని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలియజేశారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి శైలజ స్పందించారు. సిబ్బందితో ఇనుప పైపును తొలగింపజేశారు.

ఈనాడు
ప్రకటనల ప్రత్యేక అనుబంధం
15 అక్టోబరు 2024



ఉత్తరాంధ్ర కల్పవల్లి - శ్రీశ్రీశ్రీ పైడితల్లి

ప్రత్యేక సంచిక



శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
Queen's NRI Hospital
VIZIANAGARAM
The Most Preferred Multi Speciality Hospital in Vizianagaram
CELEBRATING 7th YEAR OF EXCELLENCE IN HEALTH CARE
On Wednesday, 9th October, 2024
Wish you all
7th Anniversary
Thanks to all Patron's, Doctors & Staff
Queen's NRI Hospital
Srinivasa Nagar, Opp. SBI Main Branch, Vizianagaram-530001.
Ph: 08922-225177/225188
www.queensnrihospital.com



సమస్త భక్త జనావళికి
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
విజయనగరం జిల్లాలో
TATA TISCON 550SD
EXCLUSIVE DIAMOND DEALER
TATA TISCON 550SD
BE SMART, CHOOSE SD
Arunodaya Steel Profiles
Survey No:147/8, Denkada Road, Pedathadivada, Vizianagaram.
WHOLE SALE & RETAIL IRON MERCHANTS
Authorised Dealers for
VIZAG TMT, SIMHADRI TMT, BEEKAY TURBO TMT, TATA STRUCTURA, TATA WIRON, TATA ASTRUM (SHEETS)
P.Kalidas : 9848145099, 7981914972
P.Jagan : 9440193677, 8885276488
P.Manikanta : 9948359199, 9110337993
1 టన్ను పైబడి కొనుగోలు చేసినవారికి local(10km) లోపు ఉచితంగా డోర్ డెలివరీ చేయబడును.



శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
KARSHAKA
కర్షక మహర్షి హాస్పిటల్స్ ప్రై॥లిమిటెడ్ - పార్వతీపురం
13-1-5, KMH ROAD, PARVATHIPURAM - 535 501,
PARVATHIPURAM MANYAM DIST - A.P.
PH: 08963 - 221182, 9440194511
గత 38 సం॥లుగా మీ అందరి ఆదరాభిమానాలతో ముందుకు నడిపిస్తున్న మీ అభిమాన "కర్షక మహర్షి హాస్పిటల్స్" క్రొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చింది.
★ కొత్త ఆధునిక ఆపరేషను గదుల కాంప్లెక్స్ ★ C-Aram Equipment (ఎముకలు/కాళ్ళు/యూరాలజీ ఇతర ఆధునిక ఆపరేషన్లు గురించి ★ Laparoscopy Equipment, లేపరోస్కోపి ఆపరేషన్లు గురించి ★ ఆధునిక (U/S Sonoscan Equipment/G.E. (U.S.A.) ★ Digital X-Ray ★ ఆధునిక రక్త పరీక్షలు (Laboratary) ★ సెంట్రల్ ఆక్సిజన్ కలిగిన 100 బెడ్లు + రెండు I.C.U + వెంటిలేటర్లు మెషీన్లు HFNC/ICU Emergency Wing ★ Multi Para meter Monitors ★ Cardic Defibrillator ★ ECG Machines ★ CTG Machines
ఎన్.టి.ఆర్ ఆరోగ్యశ్రీ వైద్య సేవలు ప్రారంభమైనవి
డైరెక్టర్ డా॥ ద్వారపురెడ్డి రామమోహనరావు గారు MBBS.,MS
డైరెక్టర్ డా॥ ద్వారపురెడ్డి ప్రతిమాదేవి గారు MBBS.,MBA.,HRM
మేనేజింగ్ డైరెక్టర్ ద్వారపురెడ్డి పృథ్వీమోహన్ B.Tech.,MBA.,
డైరెక్టర్ ద్వారపురెడ్డి జగదీశ్వరరావు గారు M.B.A.,B.L., MLC Ex.



శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
Tirumala | MEDICOVER HOSPITALS
HEALTH CHECK-UP TODAY FOR HEALTHIER LIFE TOMORROW
Master Health Check Up
Male - ₹ 3000/-
Female - ₹ 3500/-
Heart Check Up Package
₹ 3000/-
Essential Heart Checkup Package
₹ 700/-
Basic Health Check Up Package
₹ 1000/-
Antenatal Health Check Up Package
₹ 2000/-
Preconception Health Check Up Package
₹ 2000/-
Kidney Check Up Package
₹ 3500/-
Diabetic Health Check Up Package
₹ 1500/-
Bone Check Up Package
₹ 1800/-
Liver Health Check Up Package
₹ 3000/-
Pulmonology Health Check Up
₹ 1000/-
040 6833 4455



పుట్టినిల్లు.. మెట్టినిల్లు

కంటోన్మెంట్: రైల్వేస్టేషన్ సమీపంలోని పెద్దచెరువు పశ్చిమ భాగాన అమ్మవారి ప్రతిమ లభ్యమైంది. ఆ దిక్కునే ఉన్న చెరువు గట్టుపై ప్రతిష్ఠించారు. అదే వనంగుడి. అప్పట్లో అది కారడవి కావడం.. ప్రజలకు దూరంగా ఉందన్న కారణంతో మూడులాంతర్లు సమీపంలోకి తీసుకొచ్చారు. అదే చదురుగుడి. అయితే శాశ్వతంగా ఇక్కడే ఉంచకుండా ప్రతి ఆరునెలలకోసారి అక్కడికి తీసుకెళ్లేవారు. అలా రెండు ఆలయాలూ పుట్టినిల్లు, మెట్టినిల్లుగా మారాయి.

అభివృద్ధి ఇలా..

వనంగుడి వద్ద గల తల్లిని 1924లో నగరం మధ్యలోని మూడులాంతర్లు వద్దకు తెచ్చారు. అదే ఏడాదిలో అక్కడి తల్లి ఆలయాన్ని నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఇక్కడే ఉత్సవాలు జరుగుతున్నాయి. గుడి నిర్వహణ బాధ్యతలను విజయనగరం సంస్థానం చేపట్టింది. 1951 నుంచి ఆలయం దేవదాయశాఖ పరిధిలోకి వెళ్లింది. 1966లో పునర్నిర్మించారు. 1982లో గోపురం ఏర్పాటైంది. తూర్పు ముఖంగా ఉన్న విగ్రహాన్ని ఉత్తర ముఖంగా మార్చారు.




అందుబాటులో నిపుణులు..
పెరిగిన వైద్య సేవలు

ఒకప్పుడు మెరుగైన వైద్యసేవలు కావాలంటే విశాఖపట్నం వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలు మెరుగుపడ్డాయి. మరోవైపు ప్రైవేటు వైద్యాలయాలు సైతం పోటీ పడుతున్నాయి. విజయనగరంలో ఇప్పటికే కార్డియాక్, న్యూరో ఫిజీషియన్, న్యూరో సర్జన్, నెఫ్రాలజీ, ఆప్తమాలజీ తదితర నిపుణులు అందుబాటులో ఉన్నారు. మహారాజా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్‌సీడీ విభాగం ప్రత్యేకమైంది. ఇక్కడ వృద్ధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, మద్యం, ఖైనీ, గుట్కా బాధితులకు సైతం చికిత్స అందిస్తున్నారు. ఈఎన్‌టీ, రేడియాలజీ విభాగాలను ఇప్పటికే ఆధునికీకరించారు. కంటి విభాగం, నవజాత శిశువుల అత్యవసర విభాగం, పౌష్టికాహార పునరావాస కేంద్రం, బాలల సత్వర చికిత్స కేంద్రం, మత్తు వ్యసనపరుల విముక్తి కేంద్రాలున్నాయి.

పెద్దఎత్తున వైద్యాలయాలు..

జిల్లా కేంద్రంలో మహారాజా, ఘోషాసుపత్రులతో పాటు జిల్లాలో మూడు ప్రాంతీయ ఆసుపత్రులు, 5 సీహెచ్‌సీలు, 48 పీహెచ్‌సీలు, 20కు పైగా పట్టణ ఆరోగ్య కేంద్రాలు సేవలు అందిస్తున్నాయి. మహారాజా, ఘోషాలో వైద్య నిపుణులు, ఆచార్యులు, సహాయ ఆచార్యులు, పీజీ వైద్యులతో కలిపి 200 మందికి పైగా ఉన్నారు. ఎంఆర్ఐ, సిటీ స్కాన్, ఎక్స్‌రే, ఇతర విభాగాలు బలోపేతమయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో డయాలసిస్ కేంద్రం నడుస్తోంది. మరోవైపు గతంలో కన్నా ప్రైవేటు, కార్పొరేటు ఆసుపత్రులు రెండింతలు పెరిగాయి. గుండె శస్త్రచికిత్సలతో పాటు సంతాన సాఫల్య కేంద్రాలు సైతం కొలువుదీరాయి. సుమారు 8 బ్లడ్ బ్యాంక్‌లు రోగులకు అండగా నిలుస్తున్నాయి. చాలా ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్‌ఎస్ అందుబాటులో ఉంది. - విజయనగరం వైద్యవిభాగం





సాయి గోల్డెన్ వెంచర్స్ వారి సువర్ణ అవకాశం
మీకు మీ కుటుంబ సభ్యులకు
శ్రీ పైడితల్లి అమ్మవారు సిరిమాను ఉత్సవం శుభాకాంక్షలు
సొంత ఇల్లు
అన్ని మాత్రమే కాదు..
కుటుంబ గౌరవం మరియు భరోసా
కేవలం
45 లక్షలు
మాత్రమే
90% బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు
మన విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో...
183 గజాలు స్థలం
1200 చ॥అ॥
2 BHK
కాంపౌండ్ వాల్ & గేట్
కారు పార్కింగ్ & బైక్ పార్కింగ్
VMRDA & RERA Approved
Sai : 81433 33494, 8688796746



సమస్త భక్త జనావళికి
శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మ వారి జాతర శుభాకాంక్షలు
మన కోసం
ఓ బృందావనం
మా ఫార్మ్ ల్యాండ్‌లో అగర్ ఉడ్, శ్రీగంధం, మామిడి, కొబ్బరి, తైవాన్ జామ, దానిమ్మ మరియు వివిధ రకాల పండ్ల చెట్లతో కూడిన స్థలం ఇప్పుడు అతి తక్కువ ధరలో అత్యధిక లాభాలతో మీ ముందుకు తీసుకువచ్చింది..
గుర్ల MRO ఆఫీసు ఎదురుగా, విజయనగరం నుండి 10 కి॥మీ॥
మా ఫార్మ్ ల్యాండ్‌లో సైట్ తీసుకున్న వారికి మీ ఫ్యామిలీతో సం॥లో 4 సార్లు ఉచితంగా ఫాం హౌస్, స్విమ్మింగ్‌పూల్, ధ్యాన కేంద్రంలో ఉండే సదుపాయం కలదు.
Limited
Plots
Only
ప్రశాంతమైన వాతావరణంలో పుష్కలంగా నీటి సదుపాయం, డ్రిప్ ఇరిగేషన్ మొ॥ సదుపాయాలు అందుబాటులో కలవు.
Maa Farm Land
Cont: 91772 23366,9440576925
Passion to perform Quality
SS LOGISTICS
INFRASTRUCTURE & DEVELOPERS
CLASS-I CONTRACTORS
Maruthi Nagar, Phoolbaugh, Vizianagaram,
SURESH BABU.T MCA




శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ శుభాకాంక్షలతో...
J.P. కన్‌స్ట్రక్షన్స్ వారి అపార్ట్‌మెంట్ చర్చివీధిలో "J.P. విహార్" పేరుతో ఫ్లాట్లు అమ్మకమునకు ఉన్నవి. ఫ్లాట్లు : 3 BK ఫ్లాట్లు 1250 SFT 2 BK ఫ్లాట్లు1050 SFT చదరపు అడుగు రేటు 3400/- రూ॥లు స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకొన్నవారికి మొత్తం ఎమౌంట్‌లో 5% రాయితీ ఇవ్వబడును. అతి కొద్ది ఫ్లాట్లు మాత్రమే కలవు. 2025 జనవరి నెలాఖరుకు ఫ్లాట్లు పూర్తిచేసి ఇవ్వబడును.
బ్యాంక్ లోన్ సదుపాయం కలదు.
Facilities:
CAR Parking,
LIFT, Generator
ఇట్లు
ద్వారపురెడ్డి జగదీష్
MBA.,B.L.,
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి
మాజీ M.L.C, పార్వతీపురం,
విజయనగరం
బెలగాం జయప్రకాష్
MBA
మాజీ వైస్ ఛైర్మన్
పురపాలక సంఘం
పార్వతీపురం
చుక్క జయప్రకాష్ (J.P)
మాజీ సర్పంచ్, నర్సిపురం
మే॥డై॥ J.P. విహార్
చర్చివీధి, బెలగాం, పార్వతీపురం
Cell: 9394889737



శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర
మహోత్సవ శుభాకాంక్షలు
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవానికి విచ్చేయుచున్న భక్తులకు మా స్వాగత సుమాంజలి
కాయల వెంకటరెడ్డి
ఛైర్మన్ KVR గ్రూప్

అద్భుత ఆధ్యాత్మిక పండుగ



విజయనగరం: ‘తమ వంశ ఇలవేల్పు. పైడిమాంబ. పెద విజయరామ రాజు సోదరి. పసిప్రాయంలోనే ఆధ్యాత్మిక భావాలతో దేవి ఉపాసనలో ఉండేవారు. బొబ్బిలి యుద్ధంలో ఆత్మార్పణం తర్వాత విజయనగరంలో కొలువయ్యారు. ఈ అమ్మ ఉత్సవాలు 266 ఏళ్లుగా నిరాటంకంగా నిర్వహిస్తున్నామని’ చెప్పుకొచ్చారు పైడితల్లి దేవస్థానం అనువంశిక ధర్మకర్త, పూసపాటి వంశీయుడు అశోక్ గజపతిరాజు. ఆలయ విశిష్టత, భక్తుల నమ్మకం, ఉత్సవాల ప్రాధాన్యత తదితర అంశాలపై ఆయన ముచ్చటించారు.

ప్రభుత్వ ఉత్సవం

సిరిమానోత్సవం అద్భుత ఆధ్యాత్మిక సంబరం.. పూర్వీకుల నుంచి ఎంతో తెలుసుకున్నా. తల్లిదండ్రులతో తొలి పూజలకు హాజరయ్యేవాడిని. ఇప్పుడు నేనే తొలిపూజ చేస్తున్నా. ఏటేటా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాం. రాష్ట్ర ఉత్సవంగా గుర్తింపు పొందడంతో ఈ ఏడాది మరింత ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు చేశాం.

1758లో శ్రీకారం

పెద్ద చెరువులోంచి దీక్షాధారి పతివాడ అప్పలనాయుడు అమ్మవారి విగ్రహాన్ని తీసి మూడు లాంతర్ల కూడలిలో నిర్మించిన ఆలయంలో ప్రతిష్ఠించారు. అప్పట్లో 1758లో విజయదశమి వెళ్లిన తొలి మంగళవారం పైడితల్లి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి అప్పలనాయుడు కుటుంబీకులే వంశపారంపర్య పూజారులు.



ఆరు రోజుల ఉత్సవం..

అప్పట్లో అయిదారు రోజులు సందడి వాతావరణం నెలకొనేది. అమ్మవారి ఉత్సవాలు ఆరు రోజులు జరపాలన్నది నా మనసులో మాట. మైసూర్ ఉత్సవాలు ఆరు రోజులు జరుపుతారు. అందుకే అక్కడికి అత్యధిక సంఖ్యలో దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. అమ్మవారి సంబరాలు సైతం ఆరు రోజులు జరిపితే పర్యాటకుల తాకిడి పెరుగుతుంది. ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్‌గా గతంలోనే ఈ ప్రతిపాదన చేశా. మళ్లీ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తా. ఒక ప్రయత్నం చేస్తా. పర్యాటకంగా కూడా ఆకట్టుకునేలా నిర్వహిస్తే ఎంతో మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరుకుతుంది. ఈ దిశగా ఆలోచన చేస్తే మంచిది.

మాకు ఎంత ఆనందమో

చిన్నప్పుడు మేం ఎక్కడ ఉన్నా ఉత్సవాల నాటికి కోటకు చేరేవాళ్లం. నాకు తెలిసి ఒక్కసారి కూడా రాకుండా ఉండలేదు. అప్పట్లో వేషధారణలు ఎక్కువ ఉండేవి. వాటిని తిలకించేందుకు.. మమ్మల్ని చూడండంటూ పంపించేవారు. పదేళ్ల వయసులో సరదాగా గడుపుతూ.. వేషధారణలు చూస్తూ ఆనందంలో తేలిపోయేవాళ్లం. కోట బయటకు మాత్రం పంపించే వారు కాదు. అందుకే కోటలోని అంజనీ పుత్ర ఆలయంలో కలాకండి ప్రసాదం కోసం వెళ్లేవాడిని. నగరంలోని అన్ని వీధుల్లో సందడిగా ఉండేది. ప్రతి ఇంటా బంధుగణం కనిపించేవారు. ఉత్సవాలకు నగరం కళకళలాడేది.



తన సతీమణి సునీలా గజపతిరాజుతో కలిసి రావిచెట్టును దర్శిస్తున్న అశోక్

అలరించే వేదికలు

నాకు ఊహ తెలిసిన రోజుల్లో చాలా వేదికలు ఉండేవి. ఏ రంగం తీసుకున్నా ప్రముఖులతో కళకళలాడేవి. వేదికలు కొనసాగుతున్నా వాటి నాణ్యత తగ్గుతోందని నా ఆవేదన. సైన్స్ ప్రదర్శనలు, పుస్తకాలు, పశు ప్రదర్శన, ప్రభుత్వ పథకాల ప్రదర్శన, ఎంపిక చేసిన లబ్ధిదారులకు వివిధ యూనిట్ల పంపిణీ వంటి కార్యక్రమాలతో పూర్వవైభవం తీసుకురావాలి. అప్పట్లో రైతులు ఎక్కువ మంది వచ్చేవారు. మంచి జరుగుతుందని వారి నమ్మకం. వేషధారణలు తగ్గాయనిపిస్తోంది. ఈ విషయంలో ఆచారం, ఆనవాయితీ ప్రకారం ముందుకు వెళ్లాలి. ఆలయానికి ఏటా రూ.60 లక్షల వరకు ఆదాయం వస్తోందని అంచనా. వీటితో భక్తులకు వసతి కల్పించాలన్నది నా సూచన.


శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
గొట్లాం
శ్రీగాయత్రి జూనియర్ కాలేజి
Courses Offered
M.P.C+JEE (Mains)
M.P.C + EAPCET
Bi.P.C+NEET
G. ఎరుకునాయుడు
Director M.Sc., B.Ed
Retd. Principal, Govt. Degree College
గాయత్రి టెక్నోస్కూల్
Nursery to X Class
VI - X Class (IIT-JEE-NEET Concept Oriented)
Day & Residential
శ్రీ సద్గురు సాయి డిగ్రీ కాలేజి
Courses Offered: M.P.C
C.B.Z|M.P.Computer|B.Com(Comp.)
M.A, B.Ed.
Secretary & Correspondent
మేనేజ్‌మెంట్
Near JNTU, NH-26 Road, GOTLAM Cont: 9440106502, 9441024278


శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
S.U.S శ్రీ సూర్య ఫంక్షన్ హాల్
సాయి అరహంతనగర్, అయ్యన్నపేట జం॥, గంట్యాడ రోడ్డు, విజయనగరం
Cell: 8328667016, 8919367167, 7569433099
విజయనగరం జిల్లా ప్రజానీకానికి, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
విశాలమైన రెండు అంతస్థుల A.C. Halls మరియు Rooms Bookingకు కలవు.
శ్రీ బాలాజీ టైల్స్ & బ్రిక్స్
INDUSTRIES
Ramavaram, Gantyada
ప్రొ॥ శిరికి త్రినాధరావు - శ్రీమతి ముత్యమ్మ


కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
SMS
శ్రీ మేధన సాయి ఆటోఫైనాన్స్
TTD కళ్యాణ మండపం ఎదురుగా, విజయనగరం
9966594127
శ్రీ మేధనసాయి ఆటో కన్సల్టెన్సీ
TTD కళ్యాణ మండపం ఎదురుగా, విజయనగరం
Cell: 9985590909
శ్రీ మేధనసాయి ఆటో కన్సల్టెన్సీ
బాలాజీ జం॥, విజయనగరం
సెల్: 9948715041
శ్రీ మేధనసాయి ఆటో కన్సల్టెన్సీ
ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద, తగరపువలస
సెల్: 9885751596, 6303987723
శ్రీ మేధనసాయి ఆటో కన్సల్టెన్సీ
చీపురుపల్లి
సెల్: 9440496071
శ్రీ మేధనసాయి ఆటో కన్సల్టెన్సీ
ఎస్.కోట
సెల్: 9985552008
శ్రీ మేధనసాయి ఆటో కన్సల్టెన్సీ
గురజాడ అప్పారావు రోడ్, విజయనగరం
సెల్: 9393282120
శ్రీ మేధనసాయి ఆటో కన్సల్టెన్సీ
LTB రోడ్డు, LIC బిల్డింగ్ పక్కన విజయనగరం
సెల్: 8499913356
శ్రీలక్ష్మి ఆటో కన్సల్టెన్సీ
హోండా షోరూం ప్రక్కన, బొబ్బిలి, సెల్: 9866684588
శ్రీలక్ష్మి ఆటో కన్సల్టెన్సీ
బైపాస్ రోడ్, పార్వతీపురం
సెల్: 9966222139
శ్రీలక్ష్మి బైక్ జోన్
రైల్వే స్టేషన్ రోడ్, విజయనగరం
సెల్: 9010109710
శ్రీ సాయిసాహితి బైక్ జోన్
NCS థియేటర్ రోడ్, విజయనగరం
సెల్: 9381625059


పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
MGH
ముప్పగోపాల మల్టీ స్పెషాలిటి హాస్పిటల్
కోట జంక్షన్, విజయనగరం - 535002
ఫోన్: 08922-229917, 229927 ఎమర్జెన్సీ: 9666277608
డా॥ మైనేని కృష్ణకుమారి
ఎమ్.డి, డి.జి.ఓ
సీనియర్ గైనకాలజిస్టు,
కాన్పు, గర్భకోశ వైద్యనిపుణులు,
ఇన్ఫెర్టిలిటి సూపర్ స్పెషలిస్ట్
Ex. సూపరింటెండెంట్ ఘోష హాస్పిటల్
సంప్రదించు వేళలు:
మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు
సాయంత్రం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు
ప్రతి మంగళవారం శెలవు
హైరిస్క్ గర్భిణీ ఆసుపత్రి
స్కానింగ్ - 24గంటలు
ఓపెన్ & లాపరోస్కోపీ సర్జికల్ సెంటర్
డాక్టర్ NTR ఆరోగ్యశ్రీ
టి.పి.ఎ.కంపెనీల సదుపాయం కలదు
ఎంప్లాయిస్ హెల్త్ స్కీం
పిల్లలు లేని వారికి వైద్యం మా ప్రత్యేకత
చక్కని మహిళా వైద్యానికి చిరునామా
ఎమర్జెన్సీ కేసులు అన్ని వేళలా చూడబడును
ఇతర సేవలు: స్త్రీల వైద్యం, చిన్నపిల్లల వైద్యం, ఎముకల వైద్యం, న్యూరోసర్జరీ, చెవి, ముక్కు, గొంతు, జనరల్ సర్జరీ, జనరల్ - మెడిసిన్, గుండె వైద్యం, యూరాలజీ, కేన్సర్ చికిత్స


రామనారాయణం
శ్రీమద్రామాయణ ప్రాంగణం
కోరుకొండ రోడ్, విజయనగరం.
దర్శించండి..తరించండి..
ప్రపంచ పర్యాటక అవార్డు పొందిన
అద్భుత పుణ్యక్షేత్రం
అరవై అడుగుల అభయ ఆంజనేయస్వామిపై
" హనుమాన్ లేజర్‌షో "
ప్రతి రోజూ సాయంత్రం... గం॥ 6.30ని॥లకు, గం॥ 7.30ని॥లకు, గం॥ 8.30ని॥లకు అత్యంత అద్వితీయంగా ప్రదర్శించబడుతుంది.
ఉ.10 నుండి రాత్రి 9 వరకు
NCS Charitable Trust
Korukonda Road, Vizianagaram.

భక్తి, ముక్తిదాయకం
పూరీ జగన్నాథం



వైష్ణవ, శైవ, శాక్తేయశక్తుల నిలయం విశ్వప్రసిద్ధ పూరీ శ్రీక్షేత్రం. మూల విరాట్ జగన్నాథుడు అలంకార, శృంగార, భోజన ప్రియుడు. భక్తుల మొరాలకించే బాంధవుడు. తన నిలయానికి మరోపేరు పతితపావన క్షేత్రం. 12 నెలల్లో 13 ఉత్సవాలు, నిత్యం పండగలు ఇక్కడి ప్రత్యేకత.

రాజ దంపతుల సంతానం స్వామి

పూరీ శ్రీక్షేత్రం రహస్యమయం. మహాయుగంలో సంతానం లేని ఇంద్రద్యుమ్న మహారాజు, గుండిచా రాణి దంపతుల రాజసూయ యాగ ఫలం జగన్నాథుడని శ్రీక్షేత్ర చరిత్రలో ఉంది. తన రూపం తానే తీర్చి దిద్దుకున్న స్వామి కారణజన్ముడు. భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో దేవేరులతో శ్రీమన్నారాయణుడు కొలువుదీరి ఉంటాడు. జగన్నాథ సన్నిధి దీనికి భిన్నం. స్వామి సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రలతో కొలువుదీరి ఉంటాడు. ఆలయంలోని మరో మందిరంలో తల్లి మహాలక్ష్మి ఉంటుంది. శ్రీక్షేత్ర ఆవిర్భావం గురించి స్పష్టత లేకపోయినా, ప్రస్తుత ఆలయం 11వ శతాబ్దంలో నాటి గంగవంశరాజు చోడ గంగదేవ్ నిర్మాణం చేయించాడు. తరువాత కాలంలో పాలించిన రాజులంతా స్వామి భక్తులు. సంపదంతా పురుషోత్తమునికే అంకితం చేశారు.

దారు విగ్రహాలు..

ఇతర ఆలయాల్లో దేవతామూర్తుల విగ్రహాలు లోహాలతో తయారుచేసినవి. ఈ క్షేత్రంలో జగన్నాథ, బలభద్ర, సుభద్రల విగ్రహాలు దారు (వేపకలప)తో చేసినవి.
పుష్కరానికోసారి (12 ఏళ్లు) వాటిని సమాధి చేస్తారు. కొత్తవి తయారు చేస్తారు. దీన్ని నవకళేబర యాత్రగా పేర్కొంటారు. ఈ సమయంలో సేవాయత్‌లు కళ్లకు గంతలు కట్టుకుని నిష్ఠగా జగన్నాథునిలో ఇమిడి ఉన్న బ్రహ్మ పదార్థం వెలుపలకు తీసి నూతనంగా తయారుచేసిన దారు విగ్రహానికి మారుస్తారు. ఇదంతా గోప్యంగా జరుగుతుంది.






నిత్యం అన్నార్పణ

అన్నం పరబ్రహ్మ స్వరూపమని చాటుతున్న జగన్నాథునికి నిత్యం 'ఒబడా'(మహాప్రసాదం) అర్పణ చేస్తారు. అన్నం, ముద్దపప్పు, కూరగాయల ఇగురు, పులుసు, జున్ను పాయసం నైవేద్యంగా సమర్పిస్తారు. పండగల్లో 56 రకాల పిండివంటకాలు అర్పణవుతాయి. మంచి నెయ్యినే వాడుతారు. వంటకాలన్నీ మట్టి పాత్రల్లో చేస్తారు. కట్టెల పొయ్యిల్లో సువార్, మహాసువార్ సేవాయత్‌లు వంటలు చేస్తారు. విశాలమైన వంటశాలను మహాలక్ష్మి పాకశాల అంటారు. అదృశ్య రూపంలో లక్ష్మి స్వామికి ప్రీతికరమైన వంటకాలు చేస్తుందంటారు. పూరీ ఒబడా ఆయుర్వేద శాస్త్రరీత్యా ఆరోగ్యకరమైనదిగా నిరూపితమైంది. ఇది మహాలక్ష్మి పాకం కాగా ఎంగిలి లేనిదని, అంతా కలసి ఆరగిస్తారు. పూరీ జగన్నాథుని దర్శనానికొచ్చే భక్తులంతా మహాప్రసాదం ఆరగించే వెళతారు.

కమనీయం.. రమణీయం

స్వామికి నిత్యం 112 రకాల సేవలు జరుగుతాయి. తెల్లవారుజాము మంగళహారతి నుంచి రాత్రి పవళింపు వరకు నిర్ణీత వేళల్లో సేవలుంటాయి. గోప్య సేవలు జరిగే వేళల్లో దర్శనాలుండవు. పక్షం రోజులకోసారి దివ్య విగ్రహాలకు సంప్రదాయ రంగుల పూత జరుగుతుంది. దీనిని 'బొనొకొలగి' అంటారు. ఏడాదిలోని 12 నెలల్లో 13 యాత్రలు జరుగుతాయి. ఇందులో కీలకమైనది విశ్వప్రసిద్ధ రథయాత్ర. ఆషాఢమాసం శుక్లపక్షమి ద్వితీయ తిథి నుంచి దశమి వరకు ఈ వేడుక చేపడతారు. ఏడాదిలో తొమ్మిది రోజులు తల్లి మందిరం (గుండిచా గృహం)లో ఉండడమే దీని ప్రత్యేకత.





ప్రతి సంవత్సరం కొత్త రథాలు

ప్రతి సంవత్సరం రథాలు కొత్తగా తయారు చేస్తారు. యాత్రకు అయిదు నెలల ముందుగా సన్నాహాలు మొదలవుతాయి. జగన్నాథుడు అధిరోహించే రథం పేరు నందిఘోష్. బలభద్రుని రథం పేరు తాళధ్వజ, దేవీ సుభద్ర రథానికి దర్పదళన్ అనిపేరు. వందల సంఖ్యలో విశ్వకర్మ, కమ్మరి, రూప్‌కార్, చిత్రకార్, దర్జీసేవలు రాత్రింబవళ్లు శ్రమించి వీటిని తయారు చేస్తారు. లక్షలాది మంది భక్తులు రథాలను శ్రీక్షేత్రం నుంచి గుండిచా మందిరం(3 కిలోమీటర్లు) వరకు లాగుతారు. స్వామి రథం, లాగే తాడు తాకినా శుభం జరుగుతుందని వారి నమ్మకం.

అన్న, చెల్లితో కలిసి..

దేశంలోని ప్రముఖ క్షేత్రాల్లో రథయాత్రలు జరుగుతాయి. పూరీ యాత్రకు విశిష్టత ఉంది. స్వామి దేవేరితో కలసి వెళ్లడు. అన్న, సోదరితో వెళతాడు. దీనికి రెండు కారణాలున్నాయి. జగన్నాథుడు శ్రీమన్నారాయణుడు, బలభద్రుడు రుద్రుడు, కాగా దేవీ సుభద్ర బ్రహ్మస్వరూపం. ఈ ముగ్గురూ త్రిమూర్తులుగా తత్వవేత్తలు చెబుతారు. మరికొందరి భక్తుల నిర్వచనం ప్రకారం అన్నా సోదరుల అనురాగబంధాన్ని మానవాళికి చాటడానికి స్వామి రథయాత్రలో అన్నయ్య, చెల్లెలితో వెళతాడంటారు.


శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి
జాతర మహోత్సవ శుభాకాంక్షలు
ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండగకు
విచ్చేయుచున్న సమస్త భక్తజనావళికి,
శ్రేయోభిలాషులకు, జనసేనపార్టీ
కార్యకర్తలకు, అభిమానులకు,
వీర మహిళలు అందరికీ పండగ
సందర్భముగా స్వాగత
శుభాకాంక్షలు తెలుపుతూ...
అమ్మవారి చల్లని
దీవెనలు అందరికీ
ఉండాలని కోరుకుంటూ...
శ్రీమతి పాలవలస యశస్వి
M.A.,L.L.M
హైకోర్టు న్యాయవాది, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
జనసేనపార్టీ విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి
జనసేన, TDP JAC రాష్ట్ర సమన్వయకర్త


శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండగ
శుభాకాంక్షలు
ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి
పండగకు విచ్చేయు సమస్త భక్తజనావళికి,శ్రేయోభిలాషులకు,
ప్రజాప్రతినిధులకు, అధికార, అనధికారులకు,
కార్యకర్తలకు అభిమానులకు స్వాగత
శుభాకాంక్షలు తెల్పుతూ.. అమ్మవారి
చల్లని దీవెనలు అందరికీ కలగాలని
మనసారా కోరుకుంటూ..
శ్రీహనుమ
ఫిల్లింగ్ స్టేషన్
Y Jn., V.T. అగ్రహారం, వైజాగ్ రోడ్, విజయనగరం
HARSHA / PRANAV
ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్
T.D.P. నగర పార్టీ అధ్యక్షులు
విజయనగరం


శ్రీశ్రీశ్రీ పైడితల్లమ్మవారి జాతర శుభాకాంక్షలు
అమ్మవారి దర్శనానికి విచ్చేయుచున్న సమస్త
భక్తజనావళికి, కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు,
బంధుమిత్రులకు శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి
పండగ సందర్భముగా
మా శుభాకాంక్షలు
శ్రీ రాజేష్ SBS సెంటర్
(కిరాణా & జనరల్ స్టోర్స్)
షాపు నెం -77,
మున్సిపల్ షాపింగ్
కాంప్లెక్స్, విజయనగరం,
డోర్ డెలివరీ సదుపాయం కలదు
ప్రొ॥ గ్రంధి రాజేష్
9848124282


శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండగకు
విచ్చేయుచున్న సమస్త భక్త
జనావళికి, కస్టమర్లకు,
శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు,
స్వాగత శుభాకాంక్షలు.
గత 38 సం॥లుగా టైలరింగ్ రంగంలో అనుభవం కలిగిన
సందీప్ టైలర్స్
Sundeep
TAILORS
1st Floor, Nani Complex
M.G. Road,
Vizianagaram
మాస్టర్: CH. పరదేశి
Suit Specialist
9912562084,
7794931836


శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండగ శుభాకాంక్షలు
విద్యార్థినీ, విద్యార్థులకు, అధ్యాపక బృందానికి శ్రేయోభిలాషులకు,
బంధుమిత్రులకు అమ్మవారి సిరిమానోత్సవ శుభాకాంక్షలు. తెల్పుతూ -
అమ్మవారి చల్లని దీవెనలు అందరికీ కలగాలని మనసారా కోరుకుంటూ.. మీ
SSC (GD), RPF, RRB, SSC, (MTS,
CHSL, CGL) ఆర్మీ, నేవీ, ఉద్యోగాల శిక్షణ కొరకు
న్యూ బ్యాచ్ ప్రారంభం తేది: 17-10-2024
నారాయణ స్టడీ సర్కిల్
శ్రీ పైడితల్లి అమ్మవారి గుడి వెనుక, కెనరా బ్యాంక్ మేడపైన
విజయనగరం సెల్: 7893631879


శ్రీశ్రీశ్రీ పైడితల్లి
అమ్మవారి జాతరకు
విచ్చేయుచున్న
సమస్త భక్తజనావళికి,
స్వాగత-
శుభాకాంక్షలు
తెల్పుతూ అమ్మవారి
కృపాకటాక్షములు
ఎల్లవేళలా అందరికీ
కలగాలని మనసారా
కోరుకుంటూ..
నిర్మల,భక్తురాలు
విజయనగరం


SH
SRI HARI
PROPERTY'S
Golden waves LP No 46/2021 VMRDA
Per Sqyd 9,999/-
(గేటెడ్ కమ్యూనిటీ ప్రోజెక్ట్)
Nr భోగాపురం
ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ వద్ద
LUXURY TOWN SHIP LP No 48/2022 VMRDA
Per Sqyd 19,499/-
పోలిపల్లి జం॥, తగరపువలస
బ్యాంకులోన్ సౌకర్యం కలదు
6262335555
8328464853


శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ శుభాకాంక్షలు
SRI SIRI POLYMERS
Mfg. H.D.P.E Pipes Coils & Fittings
e-mail: srisiripolymers@gmail.com
Factory:Sy.No.44/2, Korlam Village & Panchayat
Merakamudidam (Mdl.) VZM Dist-535102
K.RAMALINGA RAJU INFRA PROJECTS
B.SESHAGIRI RAO (SESHU)
Spl. Class Contractors, Vizianagaram

సిరిలొలికించే సంబరం..
చూసిన కనులదే భాగ్యం



అన్న కోసం ప్రాణత్యాగం..

అది 17వ శతాబ్దం. అర్ధభాగం నాటికే విజయనగరం, బొబ్బిలి రాజుల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. వీరుడిగా పేరొందిన పెద విజయరామరాజు 1757లో పోరుకు బయలుదేరారు. ఈక్రమంలో అన్నకు ఆపద ఉందని ముందే గ్రహించిన పైడిమాంబ అప్పుడైన పతివాడ అప్పలనాయుడుతో పాటు మరికొందరితో కలిసి రణక్షేత్రానికి బయలుదేరారు. మార్గమధ్యలో.. దేవిలో లీనమవుతున్నానని, తన విగ్రహం పెద్దచెరువులో ఉంటుందని అప్పలనాయుడుకు చెప్పారు. విజయరామరాజు ఈ విషయం తెలుసుకుని కుంగిపోయారు. ఆయన ఆదేశాలతో జాలర్లు (అప్పట్లో బెస్తవారిగా రాజులు పిలిచేవారు) వెతకగా చెరువులో విగ్రహం లభించింది. మరోవైపు యుద్ధం మాత్రం కొనసాగుతోంది. ఈక్రమంలో ఆత్మగా వెళ్లి గాఢనిద్రలో ఉన్న అన్నను ఆమె హెచ్చరించారు. ఆయన లేచి.. మళ్లీ నిద్రపోయారు. ఆదమరిచి ఉన్న క్రమంలో తాండ్ర పాపారాయుడి రూపంలో ఆయనను మృత్యువు వెంటాడింది.

మండల దీక్షలు..

తల్లి దీక్షలు 30 ఏళ్ల కిందట ప్రారంభమయ్యాయి. ఆమె పేరిట దీక్షాధారణ చేస్తే మంచి జరుగుతుందని ఉత్తరాంధ్రుల ప్రగాఢ విశ్వాసం. ఏటా సిరిమానోత్సవానికి 20 రోజుల ముందే మాలలు వేస్తారు.

పందిరి రాట..

ఆశ్వీయుజ శుద్ధ పాఢ్యమి నాడు.. నవరాత్రులు ప్రారంభం రోజున తల్లి ఆలయాల వద్ద పందిరి రాటలు వేసి.. పండగ ఏర్పాట్లకు శ్రీకారం చుడతారు. నేరేడు కర్రను తీసుకువచ్చి పాతుతారు. అంతకుముందు తాటాకులతో పందిళ్లు వేస్తారు.





సిరిమాను ఆగమనం..

అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ ఆస్థాన పూజారుల కలలో సిరిమాను కనిపిస్తుంది. ఆ మరుసటి రోజు చెట్టును గుర్తించి, పూజలు చేస్తారు. ఓ శుభ ముహూర్తాన గంట్లు పెట్టి.. హుకుంపేటలోని సిరిమాను పూజారి ఇంటికి తరలిస్తారు. ఈ ఏడాది డెంకాడ మండలం పెదతాడివాడలో గుర్తించారు. సిరిమాను, ఇరుసుమానులను వడ్రంగులు తీర్చిదిద్దారు.

అన్నను కాపాడేందుకు వెళ్తూ ప్రాణాలు కోల్పోయింది.. అతడి ప్రాణాలకు ముప్పు ఉందని గ్రహించి హెచ్చరించేందుకు ఆత్మగా మారింది.. చివరకు వంశానికి దూరమై దేవిలో లీనమైంది.. జాలర్లకు విగ్రహ రూపంలో లభించి అమ్మవారిగా వెలిసింది.. రెండు ఆలయాల్లో ఆరేసి నెలల చొప్పున ఉంటూ పూజలందుకుంటోంది.. ఉత్తరాంధ్రుల ఇలవేల్పుగా మారి.. కోట్లాది మంది భక్తుల కల్పతరువై.. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంలా భాసిల్లుతోంది విజయనగరం పైడితల్లి. నేడు సిరిమానోత్సవం సందర్భంగా ఇలవేల్పును దర్శిద్దాం.. మొక్కులు చెల్లిద్దాం.

= కంటోన్మెంట్



చాటింపు..

సంబరాలు జరిగే సమయంలో ఈ చాటింపు ఆనవాయితీగా వస్తోంది. తల్లి పండగకు 9 రోజుల ముందే ఊరంతా చాటింపు వేస్తారు. డప్పు వాయిస్తూ గొంతెత్తి ప్రజలకు విషయాన్ని తెలియజేస్తారు. ఆడపిల్లలు, బంధువులను పిలవాలని కోరుతారు.

చండీహోమం..

ఉయ్యాల కంబాల అనంతరం వచ్చే మంగళవారం రైల్వేస్టేషన్ వనంగుడి వద్ద చండీహోమం జరుగుతోంది. దీక్ష తీసుకున్న దీక్షాధారులు చండీహోమం జరిగే ముందు రోజు మూడులాంతర్ల గుడి నుంచి ఇరుముడులతో వనంగుడికి చేరుకుంటారు. పూర్ణాహుతి, చండీహోమాలు నిర్వహించాక మాలవిసర్జన చేస్తారు. ఈ పవిత్ర కార్యక్రమంతో ఉత్సవాలు ముగుస్తాయి.



తొలేళ్లు ఉత్సవం..

సాధారణంగా కొత్త అమావాస్య నాడు కొన్ని ప్రాంతాల్లో కొత్త నాగలితో పొలాన్ని దున్ని విత్తనాలు వేస్తారు. ఇక్కడ తొలేళ్ల ఉత్సవం అనంతరమే విత్తనాలు తీసుకెళ్తారు. ఉత్సవానికి ముందు రోజు అనగా సోమవారం వైభవంగా నిర్వహిస్తారు. ఆ రోజు రాత్రి ఘటాలను ఊరేగింపుగా కోటకు తీసుకువెళ్తారు. అక్కడ కోట శక్తిని పూజిస్తారు. ఈ సందర్భంగా పూజారి రైతులకు గుడి ముందు వరి విత్తనాలు ఇస్తారు. నాగలితో భూమిని దున్నే ముందు ఆ విత్తనాలను వేస్తే పంటలు బాగా పండుతాయని అన్నదాతల నమ్మకం.



ఉయ్యాల కంబాల..

తెప్పోత్సవం జరిగిన తరువాత వచ్చే మంగళవారం నాడు గుడి వద్ద ఉయ్యాల కంబాల జరుగుతుంది. అమ్మవారికి ఉయ్యాలపై ఊగటం ఎంతో ప్రీతి. ఈ ఉత్సవంతో అమ్మవారి ఉత్సవాలు పూర్తవుతాయి. డప్పులు, మంగళవాయిద్యాలతో అమ్మవారిని ఊరేగింపుగా రైల్వేస్టేషన్ దగ్గర ఉన్న వనంగుడికి తీసుకువెళ్తారు. దీనిని అనుపోత్సవం అంటారు. ఆనాటి నుంచి వైశాఖ శుద్ధ నవమి వరకు అమ్మవారు వనంగుడిలో ఉంటారు.

తెప్పోత్సవం..

అమ్మవారు అవతరించిన పెద్ద చెరువులో హంస వాహనంపై ఘనంగా తెప్పోత్సవాన్ని నిర్వహిస్తారు. తాను జన్మించిన ఈ చెరువులో తెప్పపై తిరగటం అంటే తల్లికి ఎంతో ప్రీతి. అందుకు ఈ తంతు సంప్రదాయంగా చేపడతారు. వనంగుడిలో తల్లికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి మేళతాళాలతో ఉత్సవ విగ్రహాన్ని చెరువుకు ఊరేగింపుగా తీసుకువెళ్లి ఉత్సవం నిర్వహిస్తారు.

సిరిమానోత్సవం..

ఏటా విజయదశమి వెళ్లిన తొలి మంగళవారం ఈ ఉత్సవం జరుగుతుంది. సుమారు నెల రోజుల ముందుగా పైడిమాంబ పూజారి కలలో కనిపించి సిరిమాను చెట్టు ఉన్న స్థలాన్ని చెబుతారు. దాన్ని తీసుకొచ్చి మానుగా మలుస్తారు. ఉత్సవం రోజున విజయనగరం పురవీధుల్లో తల్లి ప్రతిరూపంగా భావించే పూజారి మూడు దఫాలు మానుపై తిరుగుతారు. పైడిమాంబ ఆటపాటలతో గడిపే కోటకు రావడమే ఈ ఉత్సవం.



అమ్మ వెలుగుజాడలు.. అష్టాదశ శక్తిపీఠాలు

సృష్టి, స్థితి, లయకారులైన బ్రహ్మ, విష్ణు మహేశ్వరులే ఈ చరాచర జగతికి మూలం అనుకుంటాం. నిజానికి ఆదిపరాశక్తే అన్నిటికీ మూలం. దక్షుడికి కూతురిగా జన్మించి శ్మశానవాసియైన పరమేశ్వరుణ్ణి వరించింది. తమకు ఆహ్వానం లేకున్నా.. తండ్రి చేస్తున్న యాగానికి వెళ్లింది. అక్కడ దక్షుడు ఈశ్వరుని నిందించగా.. సహించలేక అగ్నిప్రవేశం చేసింది. కోపోద్రిక్తుడైన ఈశ్వరుడు కాలుతున్న సతీదేవి శరీరాన్ని భుజాన వేసుకుని ఉగ్రతాండవం చేశాడు. లోకాలు అల్లకల్లోలం కాకుండా సంరక్షించేందుకు సుదర్శనచక్రంతో ఆ శరీరాన్ని ఛేదించాడు విష్ణువు. ఆ తనువు 18 ఖండాలై 18 ప్రదేశాల్లో పడి.. శక్తి పీఠాలుగా వెలిశాయి. అవే పవిత్ర అష్టాదశ శక్తి పీఠాలు.

శాంకరీ దేవి



అమ్మవారి తొడల మధ్యభాగం శ్రీలంకలోని ట్రింకోమలిలో పడి, శాంకరీ దేవిగా వెలసింది. తన కరుణాకటాక్షాలను సదా మనపై ప్రసరింపజేసే అమ్మవారి తొలి రూపం శాంకరి. ఈ దేవిని పూజిస్తే సకల శుభాలూ చేకూరుతాయట.

కామాక్షీదేవి



సతీదేవి నాభిభాగం పడిన ప్రదేశమే కాంచీపుర క్షేత్రమైంది. పాశాంకుశాలు, చెరకు గడ, భుజంపై చిలుకతో పద్మాసన భంగిమలో కొలువైన కంచి కామాక్షీ దేవిని కామాక్షీ అమ్మన్ అంటారు. చెన్నైకి 75 కి.మీ. దూరంలో ఉందీ ఆలయం.

మహాలక్ష్మీదేవి




మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మహాలక్ష్మిగా కొలువైంది ఆది పరాశక్తి. సతీదేవి నయనాలు పడిన చోటిది. ఇక్కడ అమ్మ వారిని దర్శించుకుంటే కోరికలు నెరవేరతాయని, ముక్తి లభిస్తుందని విశ్వసిస్తారు.

భ్రమరాంబికాదేవి




ఆంధ్రప్రదేశ్ శ్రీశైలంలో అమ్మవారు మల్లికార్జున స్వామి సమేతంగా భ్రమరాంబికగా కొలువు తీరింది. సతీదేవి మెడ భాగం పడిన చోటిది. ఇది శక్తి పీఠమే కాకుండా ద్వాదశ జ్యోతిర్లింగాల్లో రెండోది కూడా.

శృంఖలాదేవి



అమ్మవారి పొత్తికడుపు భాగం పడిన చోటు ప్రద్యుమ్న క్షేత్రం. ప్రసన్న వదనంతో ఆశీర్వదిస్తున్న భంగిమలో నిలిచిన శృంఖలాదేవిని దర్శించుకుంటే ప్రశాంతత చేకూరుతుంది.

చాముండేశ్వరి




సతీదేవి కురులు పడిన ప్రదేశంలో అమ్మవారు చాముండేశ్వరిగా అవతరించింది. కర్ణాటకలోని మైసూరు ఆలయంలో కొలువైన ఈ అమ్మవారు స్వర్ణ విగ్రహంగా దర్శనమిస్తోంది.

జోగులాంబ




సతీదేవి ఖండితాంగాలలో పైవరుస దంతాలు, దవడ భాగం పడిన ప్రదేశం తెలంగాణ రాష్ట్రంలోని ఆలంపూర్. జోగులాంబ అమ్మవారు ఉగ్రస్వరూపిణి కనుక ఈ ఆలయం చుట్టూ నీటి గుండం ఉంటుంది.

మాణిక్యాంబ




ఆంధ్రప్రదేశ్‌లో కాకినాడకు సమీపంలోని ద్రాక్షారామంలో వెలసింది మాణిక్యాంబ. సతీదేవి ఎడమ చెంప భాగం పడిన ప్రాంతమిది. దక్షవాటికగా ప్రసిద్ధమైన ఈ పుణ్యక్షేత్రం పరమ పవిత్రం.

గిరిజాదేవి




ఒడిశాలోని జాజ్‌పూర్‌లో వెలసిన ఆదిపరాశక్తి గిరిజాదేవి. అమ్మవారి నాభి భాగం పడిన ప్రాంతమిది. సర్వాలంకారశోభితంగా ప్రసన్న వదనంతో దర్శనమిచ్చే ఈ అమ్మ వారు బిరిజాదేవి, విరజా దేవి పేర్లతోనూ ప్రసిద్ధం.

సర్వమంగళాదేవి



గయలో వెలసిన అమ్మ సర్వ మంగళాదేవి. సతీదేవి శరీర భాగాల్లో స్తనాలు పడిన ప్రాంతమిది. ఇక్కడి అమ్మ వారిని దర్శించుకుంటే సర్వ శుభాలూ చేకూరతాయంటారు.

వైష్ణవీదేవి



హిమాచల్ ప్రదేశ్‌లోని జ్వాలాముఖిలో కొలువైంది వైష్ణవీదేవి. ఆదిపరాశక్తి నాలుక పడిన ప్రాంతమిది. ఇక్కడ అమ్మ వారిని జ్వాలాముఖిగా పూజిస్తారు. భూమిలోంచి వచ్చే సహజవాయువుల జ్వాలనే అమ్మవారి శక్తిగా భావిస్తారు.

కామాఖ్యాదేవి




గువాహటిలో వెలసిన ఆదిపరాశక్తే కామాఖ్యా దేవి. ఇక్కడి నీలాచల పర్వత శిఖరంపై సతీ దేవి యోనిభాగం పడిందని పురాణకథలు చెబుతున్నాయి. అందుకే ఇక్కడి అమ్మవారిని కామాఖ్యా దేవిగా కొలుస్తారు.

మాధవేశ్వరీదేవి



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగలో వెలసిన ఆదిపరాశక్తి మాధవేశ్వరీ దేవి. అమ్మవారి కుడిచేతి వేళ్లు పడిన ప్రాంతమిది. ఇందు మాధవీ దేవిని బృహస్పతి అమృతంతో అభిషేకించినందున ఈ పుణ్య ప్రదేశానికి అమృత తీర్థం అనే పేరు స్థిరపడింది.

విశాలాక్షిదేవి




కాశీలో వెలసిన ఆది పరాశక్తే విశాలాక్షి. సతీదేవి చెవి కమ్మ (మణికర్ణిక) పడిన ప్రదేశంలో అమ్మ వారు విశాలాక్షిగా అవతరించింది. మహా శివుణ్ణి ఆశ్చర్యంగా, కళ్లు పెద్దవి చేసి చూసినందున విశాలాక్షి అయ్యిందంటారు.

సరస్వతీదేవి



జమ్మూ కశ్మీరులో వెలసిన అమ్మవారు సరస్వతీదేవిగా పూజలందుకుంటోంది. సతీదేవి కుడి చేయి పడిన ప్రాంతమిది. ఆదిశంకరాచార్యులు ఈ మాతను దర్శించి అర్చించినట్లుగా శంకర విజయ కావ్యం తెలియజేస్తోంది.

పురుహూతికా దేవి




ఆంధ్రప్రదేశ్ పిఠాపురంలో కుకుటేశ్వరస్వామి సమేతంగా వెలసిన తల్లే పురుహూతికా దేవి. సతీదేవి పీఠభాగం పడిన ప్రదేశం కనుక పిఠాపురం అనే పేరు వచ్చిందంటారు. ఇక్కడ అమ్మవారు హుంకారిణిగానూ పూజలందుకుంటోంది.

మహాకాళీదేవి



మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో వెలసిన ఆదిపరాశక్తే మహాకాళీదేవి. సతీదేవి పైపెదవి పడిన చోటిది. కాళిదాసు నాలుకపై బీజాక్షరాలు రాసినందునే మహాకవిగా ప్రసిద్ధుడు అయ్యాడంటూ ఈ అమ్మవారిని ఆరాధిస్తారు.

ఏకవీరాదేవి / రేణుకామాత



మహారాష్ట్రలోని మాహూర్ క్షేత్రంలో వెలసింది ఏకవీరాదేవి. దక్షయజ్ఞంలో తనువు చాలించిన పార్వతీదేవి కుడిచేయి పడిన ప్రాంతమిది. రేణుకామాతగానూ ప్రసిద్ధమైన ఈ అమ్మవారి ఆలయంలో తమలపాకు, వక్కలను మెత్తగా నూరి ప్రసాదంగా ఇస్తారు.

విద్యల నగరం..
మాన్సాస్ వరం

విజయనగరం విద్యలనగరంగా పేరొందింది. పూసపాటి వంశీయుల వల్లే ఈ పేరును దక్కించుకుంది. వారు విద్యకు ఎంతో ప్రాధాన్యమిచ్చారు. దేశవ్యాప్తంగా విద్యాలయాల కోసం వేల ఎకరాల భూములను దానం చేశారు. ఎన్నో విద్యాసంస్థలను నెలకొల్పారు. నివసించే కోటను సైతం దానమిచ్చారు. దీంతో నేటికీ అనేక విద్యారంగ వ్యవస్థలతో నగరం అలరారుతోంది. - విద్యావిభాగం

విద్యాలయాల స్థాపన..

1857 నుంచి విద్యాలయాల స్థాపన ప్రారంభమైంది. తొలుత విజయనగరంలో మహారాజా ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇది రానురానూ స్వయం ప్రతిపత్తి కళాశాలగా మార్పు చెందింది. ఇక్కడ చదువుకున్న ఎంతో మంది దేశ విదేశాల్లో స్థిరపడ్డారు. తర్వాత కాలంలో పీవీజీ.రాజు ముంబయి, కోల్‌కత్తా, అలహాబాద్, బెనారస్ విశ్వవిద్యాలయాలకు పెద్దఎత్తున నగదు సమకూర్చారు. పూల్‌బాగ్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు 11 ఎకరాలను,ఆంధ్ర విశ్వవిద్యాలయానికి కొంత భూమిని విరాళంగా ఇచ్చారు. వారి ఆధ్వర్యంలోని సంగీత, సంస్కృత కళాశాలలను స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వానికి అప్పగించారు. మహిళలకు ప్రత్యేకంగా కళాశాలను ప్రారంభించారు. తండ్రి స్ఫూర్తితో ఆనంద గజపతిరాజు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందించారు. మహారాజా ఇంజినీరింగ్, పీజీ కళాశాలలను నెలకొల్పారు.


విజయనగరం జిల్లా కేంద్రంలోని సంగీత, నృత్య కళాశాల

వేల మందికి అండ..

ఆధ్యాత్మిక గురువు స్వామి జ్ఞానానంద సలహా మేరకు పీవీజీ.రాజు 1958లో మాన్సాస్ (మహారాజా అలక్ నారాయణ్ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్) ట్రస్టును ప్రారంభించారు. దాని ద్వారా 13 విద్యా సంస్థలను ఏర్పాటు చేసి, అందరికీ విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారు. ట్రస్టు పరిధిలో 105 దేవాలయాలు, 14,800 ఎకరాల భూములున్నాయి. కొంత భూమిని అమ్మి విద్యాసంస్థల మనుగడ కోసం బ్యాంకుల్లో రూ.124 కోట్లు డిపాజిట్లు చేశారు. ప్రస్తుతం విద్యాసంస్థల్లో 700 మంది సిబ్బంది పనిచేస్తుండగా.. 10,500 మంది చదువుతున్నారు. వారి కోసం ఏడాదికి రూ.7 కోట్ల మేర చెల్లిస్తున్నారు.

సంగీతం.. సాహిత్యం.

విజయనగరానికి ఇంతటి పేరు వచ్చిందంటే సంగీతం.. సాహిత్యమే కారణమని చెబుతారు.

తెలుగు, సంస్కృతం పరిరక్షణ, కవి పండిత పోషణకు మూడో విజయరామ గజపతిరాజు 1860లో సంస్కృత కళాశాలను స్థాపించారు. రాష్ట్రంలో అత్యంత ప్రాచీనమైన కళాశాల ఇదే. ప్రస్తుతం 148 మంది విద్యనభ్యసిస్తున్నారు. నాలుగో విజయరామ గజపతి కాలంలోనే నేటి సంగీత కళాశాల ఏర్పాటైంది. కళలను పోషించి విజయనగరం ఖ్యాతిని వ్యాప్తి చేసేందుకు ఆయన కృషి చేశారు. 1919లో తొలుత గాన పాఠశాలగా పెట్టారు. అలక్ నారాయణ గజపతి హయాంలో కళాశాలగా రూపాందింది.

స్వర్ణ శోభితం



విజయనగరం పట్టణం: ఉమ్మడి జిల్లా బంగారు, వెండి ఆభరణాల విక్రయాలకు పూర్వ నుంచి ప్రసిద్ధి చెందింది. ఉమ్మడి విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అన్ని రకాల దుకాణాలు ౬౦౦ వరకు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లా కేంద్రం విజయనగరంలో ౧౫౦ వరకు దుకాణాలు ఉన్నట్లు చెబుతున్నారు. ఇక్కడ కార్పొరేట్ దుకాణాలు ఎనిమిది వరకు ఉన్నాయి. పార్వతీపురం, బొబ్బిలిలో కూడా వెలిశాయి. వివిధ పండగల సందర్భంగా వ్యాపారం జోరుగా సాగుతోంది. రోజుకు రూ.౧౦ కోట్ల వరకు జరుగుతున్నట్లు పేర్కొంటున్నారు. ఇక పండగల సీజన్‌లో నాలుగింతలు అవుతుంది.

విస్తరించిన అపార్టుమెంటు సంస్కృతి..



ఉమ్మడి జిల్లాలో స్థిరాస్తి వ్యాపారం ఊపందుకుంది. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం, ఆర్థికంగా ముందుకెళ్తున్న విశాఖపట్నం పక్కనే ఉండడం, ప్రముఖ విద్యాలయాలు, అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో క్రయవిక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్థిరాస్తిపై పెట్టుబడులు పెట్టేవారు ఆసక్తి చూపుతున్నారు. బడ్జెట్ ఆధారంగా విల్లాలు, ప్లాట్లు, ఖాళీ స్థలాల కొనుగోళ్లకు మక్కువ చూపుతున్నారు. రెండు జిల్లాల్లో ఏటా ౨౦౦ వరకు అపార్టుమెంట్లు వెలుస్తున్నాయి. ఒక్కో దాంట్లో ౨౦ నుంచి ౫౦ వరకు నివాసాలుంటున్నాయి. దీంతో గిరాకీ పెరుగుతోంది. విజయనగరం కీలకంగా మారింది. జిల్లా కేంద్రం ౫౧.౬౨ చదరపు అడుగుల మేర విస్తరించి ఉండడమే దీనికి ప్రధాన కారణం. వ్యాపార కూడలిగా, వస్త్ర మార్కెట్‌కు కేంద్రంగా మారడంతో కొనుగోళ్లపై దృష్టి పెరుగుతోంది.

\- విజయనగరం పట్టణం

విజయనగరం ఉత్సవాలు

కళలకు గుర్తింపు

పైడితల్లి పండగతో పాటే విజయనగరం ఉత్సవాలు నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. 23 ఏళ్లుగా కొనసాగుతున్నాయి. విజయనగరం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, వైభవాన్ని చాటి చెప్పడం, కళాకారులకు ఉపాధి కల్పన, వారికి గుర్తింపు తెచ్చేలా చేయడమే ప్రధాన లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఖర్చు చేస్తున్నారు.

- విజయనగరం అర్బన్, ఉడాకాలనీ



ఆకట్టుకునే గోవు



వివిధ రకాల పూలతో అలంకరణ

2002లో తొలిసారిగా..

2002 ఆగస్టులో అలక్ నారాయణ గజపతి శత జయంతిని నిర్వహించారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని అశోక్ సోదరుడు దివంగత ఆనంద గజపతిరాజు కోరిక మేరకు అదే ఏడాది అక్టోబరులో తొలిసారిగా సాగి శివసీతా రామరాజు స్మారక కళాపీఠం వ్యవస్థాపకులు ఎస్.ఎస్.ఎస్.ఎస్.రాజు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. అప్పట్లో మూడు రోజుల పాటు ఏడు వేదికలపై కార్యక్రమాలు జరిగేవి. ప్రస్తుతం ఉత్సవ కమిటీలో 40 మంది సభ్యులున్నారు.

13 వేదికల్లో..

ఈనెల 13, 14వ తేదీల్లో రెండు రోజుల పాటు 13 వేదికలపై ఉత్సవాలు జరిగాయి. శాఖల వారీగా అధికారులు బాధ్యతలు చేపట్టారు. ప్రముఖుల కోసం భారీస్థాయిలో ఏర్పాట్లు చేశారు. తొలిరోజున జానపద కళారూపాలు, 15 వేల మందితో పైడితల్లి ఆలయం నుంచి అయోధ్య మైదానం వరకు ప్రారంభ ర్యాలీ చేపట్టారు. రెండు రోజులపాటు మైదానంలో మెగా సాంస్కృతిక ఈవెంట్‌తో పాటు పెట్ షో, మహారాజా సంగీత నృత్య కళాశాలలో ఫ్లవర్ అండ్ ఫ్రూట్ షో, కోటలో వైజ్ఞానిక ప్రదర్శన, గురజాడ కళాభారతిలో నాటకాలు, విజ్జీలో క్రీడా పోటీలు, రాజీవ్ స్టేడియంలో హెలీకాప్టర్ రైడ్, ఆనందగజపతి కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు, బొంకులదిబ్బ వద్ద సురభి నాటకాలు, కోట ముందు పులివేషాలు ప్రదర్శించారు. ట్యాంకుబండ్ రోడ్డులో సరస్ ఎగ్జిబిషన్, లయన్స్‌క్లబ్‌లో జానపద కళలు, ఎంఆర్ లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో కవి సమ్మేళనాలు, ఆధ్యాత్మిక కచేరీలు నిర్వహించారు.



"మైసూర్‌లో గజపతుల గురుతులు"



మైసూర్ చాముండేశ్వరీ ఆలయం

విజయనగరం మహారాజుల ఇలవేల్పు పైడిమాంబ కాగా.. మైసూర్ మహారాజుల ఇలవేల్పుగా పేరుగాంచారు చాముండేశ్వరీ దేవీ. పూసపాటి రాజులతో మైసూరు ప్రాంతానికి ఎనలేని అనుబంధం ఉంది. అక్కడి అనేక నిర్మాణాలను పూసపాటి వంశస్థులే నిర్మించారని ప్రతీతి. రాక్షసుడైన మహిషాసురుడు తన సమూహంతో దేవతలపై దండెత్తాడు. వారిని నిలువరించలేక సురులు శివుని భార్య పార్వతీదేవిని ఆశ్రయించారు. అప్పుడామె ఉగ్రరూపం దాల్చి రాక్షస మూకను సంహరించింది. ఆ మాతే చాముండీదేవిగా పూజలందుకుంటోంది. ఆ వరదాయిని కొలువైన మైసూరు ప్రాంతానికి క్రౌంచపురి అని కూడా పేరు. ఈ ఆలయ సన్నిధిలో దసరా ఉత్సవాలు ఏటా ఘనంగా జరుగుతాయి.


అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటిగా ప్రఖ్యాతి చెందిన చాముండేశ్వరి దేవాలయ ప్రాంతంలో ఎందరో మునులు, ఆధ్యాత్మిక సాధకులు తపస్సు చేశారట. అందుకే ఈ శక్తిపీఠానికి క్రౌంచపీఠం అనే పేరు వచ్చింది. మైసూర్ మహారాజులు విలువైన అనేక ఆభరణాల్ని సమర్పించుకున్నారు. అప్పట్లో ఇక్కడి ఆలయం ద్రావిడ నిర్మాణశైలిలో రూపుదిద్దుకుంది. గర్భాలయం, నవరంగ ప్రాంగణం, అంతరాల మంటపం ఉంటాయి. గర్భాలయంపైన విమానం అని పిలిచే చిన్న గోపురం, ప్రధాన ద్వారం వద్ద వినాయకుడి ప్రతిమ కనిపిస్తాయి. మహిషాసురుని రాజధాని మహిషపురం. అదే నేటి కర్నాటక రాష్ట్రంలోని మైసూరు అని భక్తుల విశ్వాసం. మహిషాసురుని సంహరించిన దేవీశక్తి చాముండి. సర్వ దేవతల తేజస్సులతో ఆవిర్భవించిన శక్తి స్వరూపం.

కర్నాటక సాంస్కృతిక రాజధాని మైసూర్ చాముండేశ్వరీ దేవాలయం కూడా దసరా ఉత్సవాలకు సిద్ధమైంది. ఇక్కడి రాజసౌధంలోని అత్యంత విలువైన స్వర్ణసింహాసనాన్ని సందర్శకులు తిలకించేందుకు అవకాశాన్ని కల్పిస్తారు. విజయనగర సామ్రాజ్యంలో దసరా ఉత్సవాల్ని అట్టహాసంగా నిర్వహించేవారు. ఈ ఉత్సవాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దసరా దిబ్బను ఇప్పటికీ హంపిలో చూడవచ్చు. చాముండేశ్వరి దేవాలయానికి వందల ఏళ్ళ చరిత్ర ఉంది. 12వ శతాబ్దంలో హోయసల పాలకులు నిర్మించారు. ఈ ఆలయ గోపురాన్ని దాదాపు 17వ శతాబ్దంలో విజయనగర పాలకులు నిర్మించారట.



ఉత్సవాల్లో పాల్గొన్న భక్తజనం

భూలోక కైలాసం... ఇంద్రకీలాద్రి



మన దేశంలోని శక్తి క్షేత్రాల్లో విజయవాడ ఇంద్రకీలాద్రి క్షేత్రం మహిమాన్వితమైనది. పావన కృష్ణా తీరంలో ఇంద్రకీలాద్రి మీద శ్రీకనకదుర్గాదేవి, మల్లేశ్వర స్వామి స్వయంగా అవతరించడం విశేషం.



ప్రాచీనకాలంలో పరాశక్తి మహిమను తెలుసుకున్న కీలుడనే యక్షుడు అమ్మవారి గురించి ఘోర తపస్సు చేశాడు. అతని భక్తికిమెచ్చి అమ్మ వరం కోరుకోమంది. కీలుడు అమ్మను తన హృదయంలో శాశ్వతంగా కొలువై ఉండాలని ప్రార్థించాడు. అనంతరం అమ్మవారు కీలునితో నీవు అద్రి(కొండ) రూపంలో ఉండమని త్వరలోనే ఈ అద్రిపై స్వయంభువుగా ఆవిర్భవిస్తానని చెప్పగా, కీలుడు ఆనందభరితుడై అద్రిగా మారారు. కొంత కాలానికి దుర్మార్గుడైన దుర్గమాసురుడిని వధించిన ఆదిపరాశక్తి కీలాద్రికి వచ్చి దుర్గాదేవిగా నిలిచింది. ఈ నగరాన్ని పరిపాలిస్తున్న మాధవవర్మ ధర్మనిరతికి మెచ్చిన దుర్గాదేవి కనకవర్షం కురిపించి కనకదుర్గాదేవిగా పూజలందుకుంటోంది. అమ్మవారి దర్శనానికి ఇంద్రుడు మొదటగా రావడం వల్ల ఈ పర్వతం ఆనాటి నుంచి ఇంద్రకీలాద్రిగా ప్రాచుర్యం పొందింది.

పరమేశ్వరుడు మల్లేశ్వరుడిగా...

ద్వాపరయుగంలో అర్జునుడు వనవాసం సమయంలో కృష్ణభగవానుని ఆజ్ఞ ప్రకారం దుర్గా అమ్మవారిని కొలిచి అనుగ్రహాన్ని పొందాడు. అనంతరం పాశుపతాస్త్రాన్ని కోరడానికి ఉమాపతి అనుగ్రహం కోసం ఇంద్రకీలాద్రిపై తపస్సు చేశాడు. అర్జునుడి భుజబలాన్ని, మనోధైర్యాన్ని వాక్ వైఖరిని పరీక్షించాలని సతీ సమేతంగా పరమేశ్వరుడు కిరాతుని రూపాన్ని ధరించి అర్జునునితో వాదించి, మల్ల యుద్ధం చేశాడు. అతని శక్తికి సంతసించి నిజరూపంతో సాక్షాత్కరించి ప్రీతితో పాశుపతాస్త్రాన్ని ప్రసాదించాడు.

అమ్మవారి క్షేత్రాలు వేటిలోనూ కనిపించని ఒక వైశిష్ట్యం ఈ క్షేత్రానికి ఉంది. ఇక్కడ అభయాంజనేయ స్వామి క్షేత్రపాలకునిగా భక్తులను, క్షేత్రాన్ని రక్షిస్తున్నారు. ఇంద్రకీలాద్రి పర్వతం నాలుగు దిశల్లోనూ ఆంజనేయస్వామి వారిని చూడవచ్చు.

ఇక్కడ ప్రధాన ఆలయం తరువాత అంతటి విశిష్టత కలిగిన ఉపాలయం మల్లేశ్వరాలయం. ఇంద్రకీలాద్రిపై మహిషాసురమర్దని రూపంలో జగన్మాత దుర్గమ్మ వెలసింది. బ్రహ్మాది దేవతలు జగన్మాతతోపాటు పరమేశ్వరుడు కూడా కొలువు ఉండాలనే సంకల్పంతో శతాశ్వమేధ యాగాలను చేయగా ఈశ్వరుడు జ్యోతిర్లింగ రూపంలో బ్రహ్మదేవునికి దర్శనమిచ్చినట్లు స్కంద పురాణం పేర్కొంది. దుర్గమ్మ దర్శనం చేసుకున్న భక్తులు ప్రధాన ఉపాలయమైన మల్లేశ్వరస్వామిని కూడా దర్శించుకోవడం సంప్రదాయం.

సీతంపేట అందాలు..

చూసొద్దాం రారండోయ్

మేఘాలను తాకే ఎత్తయిన కొండలు.. వాటి మధ్యలో నుంచి జాలువారే అందమైన జలపాతాలు.. పాల నురగల్లాంటి కొండ వాగుల ప్రవాహాలు.. అందమైన ఘాటీ రహదారులు.. ఆకట్టుకునే పోడు వ్యవసాయం.. మనసును హత్తుకునే పక్షుల కిలకిల రావాలు.. హాయినిచ్చే ఆదివాసీ తండాలు.. ఐటీడీఏ పార్కులోని అద్భుతాలు.. ఏ దిక్కు చూసినా.. ఏ మూలకు వెళ్లినా పచ్చని పర్యాటక మణిహారంగా అలరారుతోంది సీతంపేట మన్యం. కశ్మీరు కొండలు.. అరకు అందాలు.. ఊటీ సుందర రూపాలన్నీ ఇక్కడ దర్శనమిస్తాయి. పైడితల్లి సిరిమానోత్సవానికి వచ్చే భక్తులారా.. పదండి.. ఓ సారి చూసొద్దాం..

- సీతంపేట


సాహస పార్కులోని 5డీ థియేటర్



అదో సాహస కేంద్రం..

సీతంపేటలోని ఎన్టీఆర్ సాహస ఉద్యానం రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తోంది. ఇక్కడ 18 రకాల ఈవెంట్లు ఉన్నాయి. 5డీ థియేటర్ అందులో ప్రత్యేకమైంది. బోటింగ్, ఇతర సాహస క్రీడలు ఎంతో ఆకట్టుకుంటాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఇక్కడికి వెళ్లాల్సిందే.. మంచి అనుభూతి పొందాల్సిందే.. ఈ పార్కు అభివృద్ధికి రూ.1.50 కోట్లు మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. దీంతో మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

జలపాతాల సవ్వడి..

జలపాతాలకు సీతంపేట పెట్టింది పేరు. మెట్టుగూడ వద్ద సదుపాయాలు కల్పించారు. పగోడాలు, మెట్ల, స్నానాల గది, క్యాంటీన్ వంటివి ఏర్పాటు చేశారు. రోప్‌వే పనులు కొనసాగుతున్నాయి. సున్నపుగెడ్డ, మల్లి, బెనరాయి జలపాతాలు సందర్శకులను ఆకట్టుకుంటాయి.

ఆధ్యాత్మిక పరవశం..

పర్యాటకంతో పాటు ఆధ్యాత్మికతకు నెలవు ఈ ప్రాంతం. ఐటీడీఏ కేంద్రంలో తితిదే ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించారు. విశాలమైన ప్రాంతంలో ఇక్కడి స్వామివారు కొలువుదీరి ఉంటారు. మరోవైపు పులిపుట్టిలోని శ్రీరామగిరి క్షేత్రం, చంద్రమ్మ తల్లి ఆలయాలూ ప్రత్యేకంగా నిలుస్తాయి. సీతంపేటకు వెళ్లే ప్రారంభంలో పాలకొండలోని కోటదుర్గను దర్శించుకోవచ్చు.


వెంకన్న దేవాలయం

ఎలా చేరుకోవాలంటే..

విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, అటువైపు ప్రాంతాల వారు పాలకొండ మీదుగా రావొచ్చు. తితిదే దేవాలయం, సాహస పార్కు చూడవచ్చు. ఇక్కడికి 3 కిలోమీటర్ల దూరంలో మెట్టుగూడ జలపాతం ఉంటుంది. 10 కిలోమీటర్ల దూరంలో ఆడలి వ్యూ పాయింట్ ఏర్పాటైంది. కుసిమి కూడలి వద్ద నుంచి కానీ, కిట్టాలపాడు కూడలి నుంచి కానీ ఆడలి వ్యూ పాయింట్‌కు వెళ్లవచ్చు. 18 కి.మీ దూరంలో దోనుబాయి జలపాతం ఉంటుంది.

మేఘాలను ముద్దాడండి..

సీతంపేట పర్యాటకానికి ప్రధాన కేంద్రం ఆడలి వ్యూ పాయింట్. ఇక్కడికి వెళ్తే ఊటీ దారుల్లో తిరుగుతున్నట్లే అనిపిస్తుంది. ఈ సందర్శన క్షేత్రాన్ని పర్యాటక దినోత్సవం సందర్భంగా గతనెల 27న ప్రారంభించారు. రెస్టారెంట్, నైట్ క్యాంపింగ్, సెల్ఫీ పాయింట్ తదితరాలను ఏర్పాటు చేశారు. రైలింగ్, పాత్‌వే, నైట్ క్యాంపింగ్ ఏరియాకు లాన్ గ్రాస్ ఫ్లోరింగ్, ల్యాండ్ స్కేపింగ్ కల్పించారు. కార్పెట్ గ్రాస్, మొక్కలతో వ్యూ పాయింట్‌కు రహదారి ఏర్పాటు చేశారు. ఇక్కడ నుంచి కింద ఉండే పంట పొలాలు, గ్రామాలు, కొండలు, హిరమండలంలోని వంశధార ప్రధాన జలాశయం, శ్రీముఖలింగంలోని ఓ దేవాలయం కనిపిస్తాయి.

త్వరలో మరిన్ని..

రూ.4 కోట్లతో గిరిజన మ్యూజియం సిద్ధమవుతోంది. ఇప్పటికే చాలా రకాల పురాతన వస్తువులు సేకరించారు. ఆదివాసీలు వాడే యంత్రాలు, వ్యవసాయ, వేట, ఇతరత్రా పరికరాలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. జగతిపల్లి వద్ద రూ.27 కోట్లతో హిల్ రిసార్ట్స్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. తురాయిపువలస ఉద్యాన నర్సరీలో ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదన ఉంది. పొల్ల వద్ద వ్యూ పాయింట్ పెట్టనున్నారు.




ఆడలి వ్యూ పాయింట్

నైపుణ్య వ్యవస్థలో విశ్వగురువు

న్యాక్ A1+ గ్రేడ్, ఐకార్, NIRF, NBA గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం

సెంచూరియన్ విశ్వవిద్యాలయం

- విద్యార్థులకు అనువైన విద్యావిధానం
- అర్హులైన విద్యార్థులకు 100% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్
- అనుభవం గల సుమారు 500 అధ్యాపక బృందం
- అత్యాధునిక అద్భుతమైన ల్యాబ్స్
- సుమారు 140-150 కంపెనీలతో ప్రాంగణ నియామకాలు
- నూతనంగా బిఎస్సీ నర్సింగ్, వెటర్నరీ కోర్సులు
- ఆధునిక సాంకేతిక విద్యావిధానంతో విద్యార్థుల ఆశయాలకు బాసటగా విద్యాప్రణాళిక
- విద్యార్థుల్లో నైపుణ్య సృజనాత్మకతను పెంపొందించటమే సెంచూరియన్ లక్ష్యం





ఇండస్ట్రీస్ పార్టనర్‌షిప్: 60+
ఇండస్ట్రీస్ డొమైన్స్: 50+
ప్లేస్‌మెంట్స్ + ఇంటర్న్‌షిప్: 630 కంపెనీలు

సాంకేతిక విద్యలో ఒడిశాలోని పర్లాకిమిడి CUTM ఒడిశా రాష్ట్రానికే మణిహారంగా నిలిచింది. జాతీయ స్థాయిలో పేరెన్నికగన్న పలు వర్సిటీల సరసన 'సెంచూరియన్ విద్యాలయం'కు సముచితస్థానం సంపాదించుకుంది. యూనివర్సిటీ ఏర్పాటైన ఏళ్లలోనే ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా మెరుగైన విద్యనూ అందించడానికి, నైపుణ్యం, సృజనాత్మకతను పెంపొందించడానికి విజయనగరం జిల్లాలో నెల్లిమర్లలో ప్రశాంతమైన వాతావరణంలో ఆధునిక సౌకర్యాలతో క్యాంపస్ ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్, వ్యవసాయ రంగంలో ట్రెండ్ మారింది. సాంకేతిక విద్య అనేది కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదు. తమలోని ప్రతిభను ప్రపంచానికి చాటి అత్యున్నత స్థానాలకు చేరుకోవాలనే ఆలోచన విద్యార్థుల్లో నాటుకుపోయింది. మరోవైపు యావత్ ప్రపంచం సాంకేతికంగా శరవేగంగా దూసుకెళ్తోంది. అన్ని రంగాల్లో సాంకేతిక విజ్ఞానాన్ని అనుసంధానం చేయడంతో ఇంజినీరింగ్ విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

ప్రాంగణ ఎంపికలకు... పరిశోధనలకు స్వర్గధామం... సెంచూరియన్ విశ్వవిద్యాలయం.

ఇంటర్ తరువాత ఇంజినీరింగ్ విద్య ద్వారా తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్ ఉండాలని తల్లిదండ్రులు ఆశిస్తారు. అయితే ఇంజినీరింగ్ పూర్తి చేస్తేనే విద్యార్థులకు అత్యుత్తమ అవకాశాలు రావు. వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకోవడంతో పాటు తమ మేధస్సును నైపుణ్యాలనూ మెరుగుపరుచుకుంటూ నాయకత్వ సామర్థ్యాన్ని అలవర్చుకోవాలి. అన్ని రంగాల్లో నైపుణ్యంతో పాటు నిష్ణాతులైన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో మెరుగ్గా రాణించి అత్యున్నత స్థాయి చేరుకుంటారు. ఇదే ప్రధాన లక్ష్యంతో "సెంచూరియన్ విద్యా సంస్థ" పటిష్టమైన విద్యా విధానాన్ని ప్రణాళికను అమలు చేస్తోంది.

సెంచూరియన్ విశ్వవిద్యాలయం ప్రత్యేకతలు:

విద్యార్థులకు చాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ (సిబిసిఎస్), ఇంటర్ డిసిప్లినరీ, ట్రాన్స్ డిసిప్లినరీ విధానం, పేపర్ లెస్ ఎగ్జామ్ (ఆన్లైన్ టాబ్ బేస్డ్), అన్ లిమిటెడ్ ఎగ్జామ్ ఆన్ డిమాండ్, మల్టీ ఎంట్రీ, మల్టీ ఎగ్జిట్, బూట్ క్యాంప్, హెకథాన్ వంటి ప్రాజెక్టు కాంపిటీషన్స్, నూతన విద్యా విధానం ప్రకారం స్కిల్స్ ఇంటిగ్రేటెడ్ వాల్యూ యాడెడ్ కోర్సులు, మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సులు (మూక్స్) వంటి విధానాలు ఇక్కడ అమలులో ఉన్నాయి. వాటితోపాటు కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాలు (సిఎస్ఆర్), టెలి మెడిసిన్, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., స్పోర్ట్స్ ఇండోర్ గేమ్స్, జిమ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి.

ప్లేస్మెంట్స్: స్వయం, ఎన్పిటిఎల్, ఇన్ఫోసిస్, స్ప్రింగ్ బోర్డు, డసాల్ట్ సిస్టమ్స్, ఎడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డ్ డెవలప్మెంట్, కోడ్ తంత్ర, నాస్కామ్, ఫ్యూచర్ స్కిల్, ఐఐఆర్ఎస్ - ఇస్రో వంటి పలు సంస్థలతో ఎంఓయులు కుదుర్చుకోవడంతోపాటు క్యాంపస్ ఇంటర్వ్యూలు జరుగుతుంటాయి.



యాక్షన్ లెర్నింగ్ ల్యాబ్స్: ఎఆర్ విఆర్ (ఆగ్మెంటెడ్ రియాల్టీ-వర్చువల్ రియాల్టీ అసెట్స్), స్యూయింగ్ మెషిన్ ఆపరేషన్ (ఎస్ఎంఒ అడ్వాన్స్‌డ్ యూనిట్), ఇ-వాహనాల తయారీ, పావెర్ బ్లాక్ (టైల్స్ తయారీ), ప్రి కాస్టింగ్ ల్యాబ్స్, త్రీడి ప్రింటింగ్, అడిక్టివ్ మాన్యుఫ్యాక్చరింగ్, ఉడ్ ఇంజనీరింగ్ వంటి ల్యాబ్ సదుపాయాలు ఉన్నాయి.

ఇండస్ట్రీ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్: అశోక్ లైలేండ్, ఎస్ఎల్ఆర్, డసాల్ట్, బిఎండబ్ల్యు, ఐషర్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాము. విద్యార్థులు నేర్చుకునేందుకు వీలుగా వాటి యంత్రాలను కూడా అందుబాటులో ఉంచడం జరిగింది.

బెస్ట్ ప్రాక్టీసెస్: స్పెషల్ మెరిట్ కోటా, స్పోర్ట్స్ కోటా, కేంద్ర రాష్ట్ర ఉపకార వేతనాలు, విశ్వవిద్యాలయ మెరిట్ స్కాలర్‌షిప్, అదితమ్ మెరిట్ స్కాలర్‌షిప్, విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సమయంలో ప్రముఖులచే అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రివార్డులు, బంగారు పతకాల బహూకరణ, పరిశోధనలు చేసే విద్యార్థులకు తగిన ప్రోత్సాహం, పేటెంట్ మరియు పబ్లికేషన్‌కు ముందుకు వచ్చిన విద్యార్థులకు చేయూత నందించడం జరుగుతోంది.

ఇంటర్న్ షిప్స్: టాటా అడ్వాన్స్‌డ్ లేబొరేటరీ, బిఎస్ఎన్ఎల్, టెమ్స్, ఎడబ్ల్యూఎస్ తదితర సంస్థలతో ఎంఒయులు కుదుర్చుకోవడంతోపాటు విద్యార్థులకు ఇంటర్న్ షిప్స్ చేసుకోవడానికి అవకాశాలు కల్పిస్తున్నాము.

డ్రోన్స్: డ్రోన్స్ లో పైలట్ శిక్షణకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి అనుమతి లభించింది. ఆర్.పి.టి. ఓ (రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్) ఏర్పాటు చేశాము. ఇప్పటికే పలువురికి శిక్షణ ఇవ్వడం జరిగింది. డ్రోన్ల తయారీ, పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నాము. అంతేగాకుండా రైతులకు డ్రోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

భారతదేశంలో ప్రప్రథమ అత్యుత్తమ స్కిల్ యూనివర్సిటీ "సెంచూరియన్":

ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుకూలంగా విద్యాబోధన అవలంభిస్తూ దేశంలోనే అత్యుత్తమ ప్రథమ స్కిల్ యూనివర్సిటీగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం గుర్తింపు పొందింది. CUTM ఒక నైపుణ్య భారతావనిగా ప్రయాణిస్తూ... MOSDE భారత ప్రభుత్వం నివేదికలో ప్రముఖ స్థానం సంపాదించింది. ప్రపంచ వ్యాప్తంగా గల సామాజిక రంగంలో బ్రిటిష్ కౌన్సిల్ ఇచ్చిన నివేదికలో ప్రస్తావించబడిన ఏకైక విశ్వవిద్యాలయం "సెంచూరియన్" యు.ఎన్ సెక్రటరీ జనరల్‌చే CUTM వారి విద్యావిధానం విద్యా హక్కుపై ఖ్యాతించబడింది. సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఒక మోడల్ అంటూ నైపుణ్యాభివృద్ధి శాఖ గౌరవ కేంద్ర మంత్రివర్యులచే ప్రశంసలు పొంది "సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్"గా ప్రకటించబడింది.







Patents: 220+ MoUs: 239, 30+ On Campus Industrial Production Centres, 62+ Industry partners, 43+ Domains, 120+ Skill Programs

- Advertisement



MAHARAJAH'S INSTITUTE OF MEDICAL SCIENCES
మిమ్స్ జనరల్ హాస్పిటల్
నెల్లిమర్ల
జనరల్ వైద్య సేవలు
సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు
కంటి విభాగము
చెవి, ముక్కు, గొంతు విభాగము
కీళ్ళు మరియు ఎముకల విభాగము
ఫిజియోథెరపి, దంత విభాగము
మానసిక వ్యాధుల విభాగము
ఛాతీ మరియు ఊపిరితిత్తుల విభాగము
చర్మ వ్యాధుల విభాగము
చిన్నపిల్లల విభాగము
స్త్రీ మరియు ప్రసూతి విభాగము
శస్త్ర చికిత్స విభాగము
సదా మీ ఆరోగ్య పరిరక్షణలో...
1 st in Vizianagaram
ఈ ఆసుపత్రిలో డా|| NTR వైద్యసేవ EHS, ESI, WJHS సేవలు ఉచితంగా అందించబడును.
మూత్రకోశ వ్యాధి నిపుణులు
చిన్నపిల్లల శస్త్ర చికిత్స నిపుణులు
గుండె జబ్బుల వైద్య నిపుణులు
కిడ్నీ సంబంధిత వైద్య నిపుణులు
మెదడు, నరముల వైద్య నిపుణులు
జీర్ణకోశ వైద్య నిపుణులు
పసికందుల వైద్య నిపుణులు
అత్యాధునిక పరికరాలతో ఆపరేషన్ థియేటర్
తొలిసారిగా విజయనగరంలో అత్యాధునిక వైద్య పరిరక్షణలో..
HIGH END MRI-1.5 TESLA (INFINITY CHANNEL)
C.T. GE - 16 SLICE
ULTRA SOUND 3D, 4D ELLASTROGRAPHY
LIGHT SHEER DESIRE LASER
FRACTIONAL CO2 LASER SYSTEM
DLCO
అత్యాధునిక అంబులెన్స్ సౌకర్యం కలదు
ఇప్పుడు మిమ్స్ మన విజయనగరంలో
పాత బి.యస్.ఎన్.ఎల్. ఆఫీసు, పోస్టాఫీస్ దగ్గర
08922 - 24 4 365
Hours
Days